Crime Mirror
QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
1-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 137

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## సీబీజీ ప్లాంటుకు తొలి అడుగు

### రేపు కనిగిరిలో లోకేశ్, అనంత్ అంబానీ శంకుస్థాపన

### రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లు: గొట్టిపాటి

అమరావతి, రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటులో కీలక ముందడుగు పడనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు కానున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా మొదటి దానికి బుధవారం శంకుస్థాపన జరగనుంది. ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతంలో స్థాపించనున్న తొలి సీబీజీ ప్లాంటుకు మంత్రి నారా లోకేశ్‌తో కలిసి రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ఈ నెల 2న శంకుస్థాపన చేయనున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వెల్లడించారు. ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం దివాకరపల్లి సమీపంలో బుధవారం భూమిపూజ చేయనున్న ప్లాంట్ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లు స్థాపించనుందని, వీటి కోసం ఆ సంస్థ ప్రైవేటు భూములను లీజుకు సేకరిస్తుందనిద మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీడు భూములను కూడా లీజుకు తీసుకోవడం వల్ల రైతులకు ఆర్థికంగా మేలు

మిగతా 2లో

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ తొలి జీసీసీ



### ఈ సంవత్సరం చివరికల్లా ప్రారంభం

### నాలుగేళ్లలో 2,300 ఉద్యోగాల కల్పన

### సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్: అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ 'వాన్‌గార్డ్' తొలిసారిగా భారతదేశంలో అంతర్జాతీయ సామర్థ్య కేంద్రం (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది చివరిలోగా ఈ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు.. రానున్న నాలుగేళ్లలో 2,300 మందికి ఉపాధి కల్పించనున్నట్లు ప్రకటించింది, వాన్‌గార్డ్ దాదాపు ఐదు కోట్ల మంది పెట్టుబడిదారులతో సుమారు 10.4 ట్రిలియన్ డాలర్ల సంస్థగా కొనసాగుతోంది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఈవో, ఎండీ నితిన్ టాండన్, మానవ వనరుల ప్రధానాధికారి జాన్ కౌచర్, జీసీసీ-ఇండియా

- మిగతా 2వ పేజీలో

## హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

విజిలెన్స్ విచారణకు ఆదేశం.. విచారణాధికారిగా కొత్తకోట

ఎస్ఆర్‌హెచ్‌ను వేధిస్తే సహించేది లేదని సీఎం హెచ్చరిక

ఉచితంగా కాదు.. డబ్బులకే అడిగాం.. హెచ్‌సీఏ వెల్లడి

ఇచ్చిన హామీని ఎస్ఆర్‌హెచ్ నిలబెట్టుకోలేదని ఆరోపణ



2లో

## మయన్మార్‌పై మరో పిడుగు!

నేటి నుంచి భారీ వర్షాలు

భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన వారికి ఇక్కట్లే

సహాయక చర్యలకూ ఆటంకాలు

2లో

## హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు

### ఇద్దరు విద్యార్థుల ఆచూకీని సర్కార్ బయటపెట్టాలి

### ఈ అంశంపై రాహుల్ స్పందించాలి: కేటీఆర్

హైదరాబాద్:"నువ్వు ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగలు ఉండవన్నావు కదా.. మరిప్పుడు ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్



2లో



## బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

### 10నెలల్లోనే రాష్ట్రానికి రూ.8లక్షల కోట్ల పెట్టుబడులు

### ఎపి ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిది

### విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతాం

### దేశంలో 5వ అతిపెద్ద ఆర్థికనగరంగా విశాఖ మహానగరం

### తాజ్ - వరుణ్ బే శాండ్స్ హోటల్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

విశాఖపట్నం ఉత్తరాంధ్ర: బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చాడుద దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10నెలల చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి,

## కాంగ్రెస్ హామీల అమలుపై చేతులెత్తేసింది



### ఎక్కడికక్కడ ఆ పార్టీ నేతలను నిలదీద్దాం

### కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్,: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, హామీల అమలు కోసం కాంగ్రెసపై ఒత్తిడి తీసుకురావాలని, ఆ పార్టీ నేతలను

మిగతా 2లో



2లో

## ట్రంప్ టారిఫ్‌ల టెన్షన్!

### రేపే డెడ్‌లైన్.. ఎగుమతిదారుల్లో అయోమయం

### రంగాలవారీ వడ్డింపా.. విడివిడిగా ఉత్పత్తుల మీదా అని ఆందోళన

### నాలుగు స్థాయిల్లో టారిఫ్‌ల ప్రభావం ఉండొచ్చని అంచనా

### వాయిదా వేసే అవకాశం ఉందని ఆశాభావం

### భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 119.71 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార టారిఫ్‌ల అమలుకు డెడ్‌లైన్ అయిన ఏప్రిల్ 2 దగ్గరపడటంతో ఎగుమతి సంస్థల్లో గుబులు, గందరగోళం నెలకొంది. ఏయే రంగాలపై ఎంతెంత వేస్తారు, ఏయే రంగాలను వదిలేస్తారు అనే అంశాలపై అందరిలోనూ అయోమయం నెలకొంది. వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరిపే దేశాల జాబితాలో భారత్‌ని కూడా అమెరికా చేర్చడంతో ... టారిఫ్‌లపై బేరసారాలు చేసేందుకు అవకాశం దొరకవచ్చని, కొన్నాళ్లయినా సుంకాలు వాయిదా పడొచ్చేమోనని ఆశాభావం






# మయన్మార్‌పై మరో పిడుగు!

నేపిదా(మయన్మార్), మార్చి 31: భూప్రకోపానికి గురైన మయన్మార్‌పై ఇప్పుడు మరో పిడుగు పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.. బంగాళాఖాతంలో గల్ఫ్ ఆఫ్ మర్తబాన్‌కు సమీపంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఏప్రిల్ 1 నుంచి మయన్మార్ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు తెలిపింది. ఇప్పటికే భూకంపం ప్రభావం దేశవ్యాప్తంగా ఉండడం.. 60%-%70% ఇళ్లు, ఆస్పత్రులు, ప్రార్థన మందిరాలు, మఠాలు దెబ్బతినగా.. పునరావాస కేంద్రాలు లేక.. పౌరులు ఆరుబయటే ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తే.. భూకంప బాధితుల పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటుగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలకు కూడా భారీ వర్షాలు ఆటంకంగా మారే ప్రమాదముంది. భూకంప ప్రభావిత ప్రాంతాలైన ముయి, ఖోట్సాంగ్ మినహా.. సికాయ్, మాంటాలే, నాంగ్, పఖో, షామ్ ప్రావిన్సుల్లో సోమవారం సాయంత్రం నుంచే వర్షాల ప్రభావం మొదలైందని మయన్మార్ విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ 4%-%6 తేదీల్లోనూ మరో అల్పపీడన సూచన ఉందని, అప్పుడు గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మర్తబాన్ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలుంటాయని మయన్మార్ వాతావరణ విభాగం అధికారి ఓవెన్ నై హెచ్చరించారు.



**సహాయానికి.. మిలటరీ అడ్డంకులు**

భూకంప విధ్వంసం కవరేజీకి వచ్చే అంతర్జాతీయ మీడియాను నిషేధిస్తూ మయన్మార్ మిలటరీ సర్కారు(సైనిక మండలి) ప్రతినిధి జనరల్ ఝావో మ్యుంగ్‌థాంగ్ ఉత్తర్వులు జారీ జారీచేశారు. పలు అంతర్జాతీయ మీడియా సంస్థల నుంచి మిలటరీ ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయని, అయితే.. విదేశీ మీడియా ప్రతినిధులకు ప్రస్తుతం సౌకర్యవంతమైన వసతులు లేవని, దాంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. కాగా.. రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన మిలటరీ సర్కారు.. రెబల్స్ ప్రాంతాల్లో వైమానిక దాడులను యథావిధిగా కొనసాగిస్తోంది. హెలికాప్టర్లు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో పదుల సంఖ్యలో రెబల్స్ చనిపోయారని థాయ్‌లాండ్ కేంద్రంగా పనిచేస్తున్న మయన్మార్ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఆస్పత్రులన్నీ భూకంప బాధితులతో నిండిపోగా.. మిలటరీ సర్కారు ఆంక్షలను విధిస్తోందని.. ఈ విధానం సరికాదంటూ ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఆగ్రహం వ్యక్తం చేసింది. సహాయక బృందాలను అడ్డుకోవొద్దని కోరింది. స్కైవిల్లాలో భూకంప శిథిలాల కింద చిక్కుకున్న 29 ఏళ్ల ఓ గర్భిణి.. 12 గంటల పాటు మృత్యువుతో పోరాడింది. చైనా రెస్క్యూ బృందాలు ఈ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టగా.. శనివారం రాత్రి ఆ గర్భిణి మూలుగు వినిపించడంతో జాగ్రత్తగా స్లాబును కట్ చేసి, ఆమెను కాపాడారు. మాండలేలోని 'గ్రేట్‌వాల్' హోటల్‌లో మరో గర్భిణిని మయన్మార్ అగ్నిమాపకశాఖ కాపాడింది. మరోవైపు, మాండలే సమీపంలోని బంగారు గనిలో 27 మృతదేహాలను వెలికి తీశామని పియర్స్ టౌన్‌షిప్ మిలటరీ కౌన్సిల్ అధికారులు చెప్పారు. భూకంప మరణాల సంఖ్య 3,034కు చేరుకుందని, థాయ్‌లాండ్ కేంద్రంగా పనిచేస్తున్న డెమోక్రాటిక్ వాయిస్ ఆఫ్ బర్మీస్(డీవీబీ) వెల్లడించింది. మాండలేలోని 11అంతస్తుల స్కైవిల్లా భవనం ఆరో అంతస్తులో 75 ఏళ్ల వయసున్న ఓ బామ్మ తన కొడుకు, కోడలు, ముగ్గురు మనవరాళ్లతో ఉంటోంది. శుక్రవారం నాటి భూకంపంతో ఆ భవనం కుప్పకూలిపోయింది. ఆ సమయంలో బామ్మ, ఆమె మనవరాళ్లు మాత్రమే ఫ్లాట్‌లో ఉన్నారు. శిథిలాలు మీదపడి రక్తపు గాయాలైనా.. ఆ బామ్మ భయపడలేదు. బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఓ సుత్తి ఆమె చేతికి దొరికింది. దాన్ని మనవరాళ్లకు ఇచ్చి, గోడలను పగులగొట్టి.. బయటపడాలని సూచించింది. ఆ మనవరాళ్లు కష్టపడి ఓ రంధ్రం చేసి, బయటకు రాగలిగారు. అయితే.. ఆ రంధ్రం చిన్నదిగా ఉండడంతో బామ్మ మాత్రం బయటకు రాలేకపోయారు. అంతలో తదనంతర ప్రకంపనలతో శిథిలాలు మరింత కుంగాయి.

# సీబీజీ ప్లాంటుకు తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని వివరించారు. ఈ ప్లాంట్ల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలూ దక్కుతాయని అన్నారు. రైతులు కౌలుకు ఇచ్చినా ఏటా రూ.4వేల నుంచి రూ.5వేలు కూడా దక్కని భూములను గుర్తించామని అన్నారు. ప్రభుత్వ భూములకు ఎకరాకు రూ.15వేలు, ప్రైవేటు భూములకు ఎకరాకు రూ.31 వేలు చెల్లిస్తుందని వివరించారు. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో 100 టన్నుల సామర్థ్యంతో సీబీజీ ప్లాంటు నిర్మాణాన్ని చేపడుతుందని, త్వరలోనే గిద్దలూరు, మార్కాపురం, దర్శి, కొండపిలోనూ ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి వివరించారు. ఆయన వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలుపై చేతులెత్తేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ నిలదీయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలు బలపడాలంటే... బీజేపీని గెలిపించాలన్న నినాదంతో స్థానిక ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్ ఛలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు, స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశాలు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జనజాగరణ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా.. రెండు సీట్లను బీజేపీ గెలుచుకుందని గుర్తు చేశారు. బీజేపీ బలపడాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటురని పేర్కొన్నారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక బరిలో నిలవాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం ఆ పరిధిలోని పార్టీ జిల్లా అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.

# హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిలుస్తుందని పేర్కొన్నారు. పలువురు హెచ్‌సీయూ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూముల పరిరక్షణకు యూనివర్సిటీ విద్యార్థులు చూపుతున్న తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. హెచ్‌సీయూలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు చెబుతున్నారని, వారి ఆచూకీని ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్‌సీయూకు రెండు సార్లు వచ్చి వెళ్లిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు తాజా అంశంపైనా స్పందించాలని కోరారు. బీజేపీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు... ఈ విషయమై ఎందుకు మాట్లాడడం లేదు? విద్యార్థుల తరపున నిలబడేందుకు వారి మనసు రావడం లేదా? అని నిలదీశారు.

# ట్రంప్ టారిఫ్‌ల టెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

నెలకొంది. ఈ నేపథ్యంలో టారిఫ్‌లు, ఏయే రంగాలపై ప్రభావం పడొచ్చనే అంశాలను ఒకసారి చూస్తే.. వివిధ దేశాలతో తమకున్న వాణిజ్య లోటును భర్తీ చేసుకునేందుకు వాటి నుంచి తమకు వచ్చే దిగుమతులపై అమెరికా సుంకాలను విధించడం / పెంచడం వంటి చర్యలు తీసుకునేందుకు ఉద్దేశించిన ప్రతిపాదన ఇది. అమెరికన్ ఉత్పత్తుల దిగుమతులపై ఇతర దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని, అవరోధాలు ఏర్పరుస్తున్నాయనేది ట్రంప్ ఆరోపణ. దీని వల్ల 1 లక్ష కోట్ల డాలర్ల మేర వాణిజ్య లోటు ఉంటోందని, దీనితో అమెరికన్ పరిశ్రమలు, వర్కర్లపైనా ప్రతికూల ప్రభావం పడుతోందనేది ఆయన వాదన. 2021-%22 నుంచి 2023%-%24 మధ్య కాలంలో భారత్‌కు అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశంగా ఉంది.

# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హోటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేష్ తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, సోమవారం ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి



కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి.

**ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం**

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు, 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబునాయుడు ని 53రోజులు జైలులో నిర్బంధిచినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతోపాటు విశాఖప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. తమ అధినేత చంద్రబాబునాయుడు రామతీర్థం వెళ్తుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటి హబ్ గా అభివృద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5ఏళ్లలో 50వేల హోటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

**ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం**

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో 500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హోటల్, గ్రేడ్ ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్ 1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ తొలి జీసీసీ

(మొదటి పేజీ తరువాయి)



వాన్‌గార్డ్ హెడ్ వెంకటేశ్ నటరాజన్‌లు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన చర్చల అనంతరం వాన్‌గార్డ్ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రస్తుతం ప్రకటించిన ఈ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఈ సంవత్సరం చివరి నాటికి నగరంలో పనిచేయడం ప్రారంభిస్తుందని ఆ సంస్థ సీఈవో ప్రకటించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఈ జీసీసీ ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేస్తుందని చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు సీఎం భరోసా ఇచ్చారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లకు అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందని సలీం రాంజీ తెలిపారు.

# హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

హైదరాబాద్, : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎసఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అందుకు కారకులైనవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వివాదంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కాంప్లిమెంటరీ పాసుల విషయంలో తమపై హెచ్‌సీఏ ఒత్తిడి తెస్తోందని, వేధింపులకు గురి చేస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించిన విషయం తెలిసిందే..! హెచ్‌సీఏ తీరు మారకపోతే.. హైదరాబాద్ నుంచి ఐపీఎల్ వేదికను మార్చుకుంటామని హెచ్చరించింది. దీంతో ఈ వివాదం ముదిరి.. సీఎం దృష్టికి వెళ్లింది. దీంతో.. ఆయన విచారణకు ఆదేశిస్తూ.. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని విచారణాధికారిగా నియమించారు. సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయనను ఆదేశించారు. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఎవరు ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనిఫాం ఆఫీసర్లయినా,




ఇతరులెవరైనా ఉపేక్షించేది లేదన్నారు. కాగా.. ఈ అంశంపై హెచ్‌సీఏ స్పందించింది. తాము కోటాకు మించి కాంప్లిమెంటరీ పాసులను ఎన్నడూ అడగలేదని పేర్కొంటూ.. సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. "హెచ్‌సీఏ క్లబ్ సెక్రటరీలకు ఇచ్చే పాసులు సరిపోక.. మరికొన్ని పాసులను డబ్బులిచ్చి కొనుగోలు చేయడానికి అవకాశమివ్వాలని కోరాం. అందుకు ఎస్ఆర్‌హెచ్ అంగీకరించింది. ఆ తర్వాత ఇలా ఈమెయిల్స్‌ను లీక్ చేయడం పద్ధతికాదు" అని ఆ ప్రకటనలో వివరించింది. స్టేడియంలో సీట్ల మార్పు సమయంలో.. ఆరెంజ్ రంగు సీట్లకు అయ్యే వ్యయంలో రూ.10 కోట్ల వరకు సీఎసఆర్ నిధుల కింద అందజేస్తామని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ ముందు పేర్కొన్న ఎస్ఆర్‌హెచ్.. ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించింది. ఆ నిధులను అడిగితే.. స్టేడియానికి రంగులు వేయడానికి ఖర్చుచేశామని చెప్పిన ఎస్ఆర్‌హెచ్.. పనుల వివరాలు మాత్రం చెప్పడం లేదని వివరించింది. ఇప్పటికైనా ఈమెయిల్ రాయబారాలను కట్టిపెట్టి, సమస్య పరిష్కారానికి హెచ్‌సీఏ కార్యవర్గంతో చర్చించేందుకు ముందుకు రావాలని ఎస్ఆర్‌హెచ్‌ను కోరింది.

# కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో పంచాంగ శ్రవణలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్):ఉగాది సందర్భంగా కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన పంచగా శ్రవణం కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. వేద పండితులు మంత్రోచ్చారణ ల మధ్య పూజాది కార్యక్రమాలు నిర్వహించి నాయకులకు కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉగాది నుండి రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్, డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ, సానం నర్సింగ్ గౌడ్, కాశి గారి యాదగిరి నేత, ఉస్కెమూరి నిరంజన్ నేత, గడ్డం సత్యనారాయణ నేత, బాస శ్రీనివాస్ నేత, వెంకటేష్ గౌడ్,కళ్లెం లక్ష్మారెడ్డి, అనిల్,గట్టయ్య, రమేష్ గుప్తా, శేఖర్ నేత,దొంత రాజు నేత, రాధాకృష్ణ నేత, ఉస్కెమూరి శ్రీనివాస్ నేత, రాము నేత, పవన్ కుమార్ నేత, సుందర్, స్థానికు లు, కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు .





## ఉప్పర్‌పల్లి శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో పంచాంగ పఠనం

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లి శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగం చెప్పారు. ఈ కార్యక్రమంలో బొక్క బాల్‌రెడ్డి, ధర్మారెడ్డి, పుస్తకాల నర్సింగ్‌రావు, జయరామ్‌ముదిరాజ్, రేసు నర్సింహ్మారెడ్డి, మోహన్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, కృష్ణగౌడ్(కిట్టు) ఆకుల కిషన్, రామిరెడ్డి, పోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, పసుపుల మహేష్, పుస్తకాల శ్రీనివాస్, బొక్క మల్లారెడ్డి, రామ్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, జగన్, శ్రీనివాస్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, తుంగ వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, చిలుకూరు వెంకట్‌రెడ్డి, దినేష్, రవి, వై.ప్రభాకర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవానీ కాలనీలో పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** పార్కులను అధునాతన పద్దతిలో అభివృద్ధి చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ భవానీ కాలనీలో ఉగాది పండుగ సందర్భంగా పార్కును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పార్కులో అన్ని సౌకర్యాలతో మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర,మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, సుమన్ గౌడ్, భవానీ కాలనీ వాసులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## లక్ష్మీగూడ పోచమ్మ దేవాలయ భూమి పూజ ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడలో కొత్తగా నిర్మించనున్న పోచమ్మ దేవాలయానికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల కోరిక మేరకు ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించామని త్వరితగతిన పనులను పూర్తి చేస్తామన్నారు. దాతలు ముందుకు వచ్చి తమ తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.రఘుపతిముదిరాజ్, దారముని రమేష్‌ముదిరాజ్, నర్సింహ్మాముదిరాజ్, ఎన్.శంకర్, రఘుసాగర్, నాగేష్‌గౌడ్, నర్సింగ్‌రావు, మహేందర్ ముదిరాజ్, బాలరాజ్‌ముదిరాజ్, విగ్నేష్‌ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్, అడికే మారప్ప, సి.రాజుముదిరాజ్ తదతరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారం కోసమే గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభం

**అసోసియేషన్ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజల సమస్యల పరిష్కారం కోసం గ్రేటర్ అల్కాపూర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రారంభించామని అసోసియేషన్ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. అల్కాపూర్ కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అసోసియేషన్‌లో చేరవచ్చని స్వాగతించారు. ప్రతి కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సత్వరమే పరిష్కరించడానికి అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. ఉగాది పండుగ రోజు శుభ సూచకంగా 750 మందితో అసోసియేషన్‌ను ప్రారంభించామన్నారు. కమ్యూనిటీ వెల్ఫేర్ కోసం కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఎంతో మంది అల్కాపూర్ నుంచి తమ అసోసియేషన్‌లో చేరినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. స్థానిక చిన్న చెరువులో గుర్రపుడెక్క బాగా పెరిగిందని, అధికారులు వెంటనే దానిని తొలగిస్తే దోమల బెడద తప్పుతుందన్నారు. ఇక్కడ ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా పెరిగిందని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ముందుకు సాగుతున్నామన్నారు. అల్కాపూర్ కాలనీలో భూకబ్జాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం గర్వ ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్ తణుకురి మాట్లాడుతూ 15,20 ఏళ్లుగా ఇక్కడ ఉంటున్నామని ఎన్నో సమస్యలను గుర్తించామని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో వెబ్‌సైట్ ప్రారంభిస్తామని ప్రజలు తమ సమస్యలను అందులో ప్రస్తావిస్తే తగిన చర్యలు తీసుకుంటాఆమన్నారు. కామన్ మెన్‌కు ప్రభుత్వానికి మధ్య వారధిల పని చేస్తామని తెలిపారు. డ్రైనేజీ సమస్యలను కూడా పరిష్కరించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వినరతి సురేష్, ఎంఆర్ఎన్ దదిలీప్, కిరణ్‌కుమార్, పురుషోత్తంరావు, శ్రీధర్, శ్రావణ్‌కుమార్, చిరాన్ జిత్ గోష్, అనుపమ, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలి...!

**ఏక్ మామిడి ఈద్గా వద్ద నల్ల రిబ్బన్స్ కట్టుకొని నిరసన మోదీ డౌన్ లోడ్ అంటూ నినాదాలు...!**

**కేంద్ర ప్రభుత్వం తమ తీరును మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం...!**

**ఏక్ మామిడి మాజీ సర్పంచ్,మజీద్ కమిటీ అధ్యక్షులు రఫి డిమాండ్...!**



**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వక్ఫ్ సవరణ చట్టం 2024ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏక్ మామిడి మాజీ సర్పంచ్,మజీద్ కమిటీ అధ్యక్షులు రఫి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి గ్రామ సమీపంలో గల ఈద్గా వద్ద ప్రధానమంత్రి మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ఏక్ మామిడి మాజీ సర్పంచ్,మజీద్ కమిటీ అధ్యక్షులు రఫి ఆధ్వర్యంలో నల్ల రిఫరెన్స్ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా వక్ఫ్ సవరణల పేరుతో ముస్లింల ఆస్తులను కబలించే దుర్మార్గపు చర్యలకు మోదీ సర్కార్ తెరలేపి పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన చేస్తోందన్నారు.వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ బిల్లు ఆమోదం పొందితే దేశవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటం బాధాకరమన్నారు.సమస్య ముస్లిం సమాజందే కాకుండా దేశ సమస్యగా ప్రతి ఒక్కరూ భావించి బిల్లు సవరణను అడ్డుకోవాలని ఆయన కోరారు.వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులపై ప్రైవేటు సంస్థలకు,ప్రభుత్వాలకు ఎటువంటి అధికారం ఉండదని,ఆస్తులపై అధికారం చేజిక్కించుకోవాలనే కుట్రతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. భవిష్యత్‌లో ముస్లింల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముస్లిం పెద్దలు వక్ఫ్ బోర్డు ద్వారా పలు ఆస్తులను ఏర్పరిచారని,వాటిని స్వాధీనం చేసుకోవాలన్న కుట్రతో బిల్లును తెరపైకి తెచ్చారన్నారు.ప్రతి ఒక్కరూ బిల్లును వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంల్లో మజీద్ కమిటీ ఉపాధ్యక్షులు ఖద్దర్,సెక్రటరీ ఫెరోజ్,రైహేమత్, రహీం,మాజీ మజీద్ అధ్యక్షులు గౌస్,ఎం.ఏ రహీం,సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పాదయాత్రను విజయవంతం చేయండి

**౧-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్**

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించుటకు ఏప్రిల్ 3వ తేదీన నంచర్ల లో పాదయాత్ర ప్రారంభించి ఏప్రిల్ 10 వ తేదీ వరకు కొనసాగించే పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్విట్ ఇండియా నినాదంతో ఉప్పు సత్యాగ్రహం చేసి తెల్ల దొరల నుండి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ బాపూజీ గురించి, భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీనవర్గాల భారతీయులందరికీ సమన్యాయం చేసిన బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ గురించి వివరించుతూ ప్రపంచంలోనే భారత దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగ్రామిగా నిలిచే విధంగా పాటుపడిన జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి వివరించుతూ భారత్ లోనే సెక్యులర్ నినాదంతో ముందుకు వచ్చి భారతీయులంతా సమానంగా హక్కులు పొందే విధంగా నడిపించిన, నడిపిస్తున్న స్వాతంత్ర సమరయోధులు కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి గ్రామ గ్రామాన చాటి చెప్పే విధంగా పాదయాత్ర ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, కడారి తిరుపతి, పూసల తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, పెగడపల్లి టౌన్ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్ మండల నాయకులు ఇస్లావత్ రవి నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర అంజి నాయక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, దీకొండ మహేందర్ తడగొండ లక్ష్మణ్, శ్రీరామ్ అంజయ్య, మాజీమండల అధ్యక్షులు ఆకుల విష్ణు, లింగంపల్లి మహేష్, నీరటి రాజ్ కుమార్, రాజేందర్ పుల్కం జలపతి, బొడ్డు రమేష్, మల్యాల ఎల్లయ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చేది ముమ్మాటికీ బిఆర్ఎస్

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు...!**

**నవాబుపేట మండల బీఎస్పీ..ఎమ్మార్పీఎస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక...!**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే హరీష్ రావు...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సబ్బండ వర్గాల సంక్షేమం గురించి ఆలోచించిన సిఎం కెసిఆర్ పై తెలంగాణ ప్రజలకు అపారమైన ప్రేమ ఉందని,వచ్చే ఎన్నికల్లో గెలిచేది ముమ్మాటికీ బిఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలానికి చెందిన బీఎస్పీ, ఎంఆర్పీఎస్ నాయకులు మండల అధికార ప్రతినిధి పట్లన భరత్ రెడ్డి,మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు వారిని బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సారించామని, కొన్ని విషయాలు విస్మరించామని, కార్యకర్తలపై, నాయకత్వంపై దృష్టిపెడతామన్నారు. మన మంచితనాన్ని ప్రజలు గుర్తిస్తారని, పార్టీ మారిన చోట ఉప ఎన్నికలు ఖచ్చితంగా వస్తాయి. దానికి ఇప్పట్నుంచే సిద్ధం కావాలని, కేడర్‌కు పార్టీ అండగా ఉంటుందన్నారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో జామచంద్రన్,బక్కని శేఖర్,సందీప్,చరణ్,చంటి,డానియల్,సురేష్,లక్ష్మణ్, నగేష్, జామ సుదర్శన్,బద్రి,నంగి రాజేందర్,ఎర్ర నగేష్,చేవెళ్ల శ్రీనివాస్, రాములు,జోగు వెంకటేష్,భరత్ కుమార్, తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మందుల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి సుధాకర్,తదితరులు ఉన్నారు.





## చలివేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, అండెం సంజీవరెడ్డి ప్రారంభించారు అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా గుండాల మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ సేవా కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ :** పవిత్ర రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ ముస్లిం సోదరుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉపవాసదారులకు మరియు ప్రయాణికులకు ఉచితంగా తాగునీరు పంపిణీ చేసి, సేవా గుణాన్ని చాటుకుంది.స్థానిక బంగారిగడ్డ ఈద్గా వద్ద హాస్పిటల్ ఆధ్వర్యంలో మంచినీళ్ల పంపిణీ చేయగా, రోడ్డుపై ప్రయాణించే ప్రజల కోసం కూడా నీటి సరఫరా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రతినిధి తిరునగర్ అభిజిత్ మాట్లాడుతూ..రంజాన్ మాసంలో ఉపవాసదారులకు సహాయం చేయడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పాల్గొని, హాస్పిటల్ నిర్వహించిన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్పొరేట్ వైద్యం తక్కువ ఖర్చుతో పేదలకు అందించేందుకు అపోలో రీచ్ ఆస్పత్రి ఎప్పుడూ ముందుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మక్దూం పాషా, మున్సిపల్ మాజీ ఫ్లో లీడర్ ఎండి ఇలియాజ్, బాలే షహీద్, హబీబ్, బుల్లెట్ బాబా తదితరులు పాల్గొన్నారు. అపోలో రీచ్ హాస్పిటల్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు.

## నాగార్జున సత్యనారాయణ శర్మకు ఉత్తమ ఆధ్యాత్మిక ఉగాది పురస్కారం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సాహితీ మేఖల సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణం ఎస్.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన శ్రీ విశ్వా వసు నామ ఉగాది పురస్కారాల వేడుకలలో చిట్యాల మండలం మొర్సుగూడెం గ్రామ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అర్చకులు నాగార్జున సత్యనారాయణ శర్మకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఆధ్యాత్మిక ఉగాది పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ పురస్కార గ్రహీత పురుషోత్తమాచార్యులు నల్గొండ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మేరెడ్డి యాదగిరిరెడ్డి సాహితీ మేఖల సమస్త అధ్యక్షులు పున్న అంజయ్య తేజస్విని సాహితీ సంస్థ అధ్యక్షులు పెందోట సోము తదితరులు పాల్గొన్నారు.



# సరిపోయింది మీ ఇద్దరికీ.. సాగుతుంది మీకలా..!

- **రాష్.. నాకు ప్రతిపక్ష హోదా ఇస్తేకానీ అసెంబ్లీకి రాను.. అని జగన్ మొండికేశారు. ఇటు కేసీఆర్ సైతం నేనేంటి? అసెంబ్లీకి వచ్చి మీ మాటలు వినేదేంటి? అన్న ధోరణిలో ఉన్నారు. ఆయన కొడుకు కేటీఆర్ అయితే.. ఆ మాట నేరుగానే చెప్పేశారు. ఇది ప్రజలిచ్చిన తీర్పును గౌరవించడమా ?అవమానించడమా?**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** అధికార పక్షంగానే కాదు.. ప్రతిపక్ష పాత్రలోనూ అటు ఏపీలో జగన్.. ఇటు తెలంగాణలో కేసీఆర్ తగ్గేదే లే.. అంటున్నారు. తమది ఒకటే దారి అని చాటుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాల మీద ఒంటికాలిపై లేచి, మైకులు ఇవ్వకుండా.. వారిని చీడపురుగుల్లా పరిగణిస్తూ రాజ్యమేలారు! కట్ చేస్తే.. ఇప్పుడు రాజ్యం పోయింది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు కనీసం ప్రతిపక్షం హోదా అయినా దక్కింది. కానీ.. ఏపీలో జగన్ అందుకు కూడా నోచుకోలేదు! ఇంద్ర భవనాన్ని తలపించేలా సచివాలయం కట్టుకున్నా.. అందులో కూర్చొనే భాగ్యం కేసీఆర్‌కు దక్కలేదు. ప్రతిపక్షంగా నిలిచినా.. ప్రతిపక్ష నేత హోదా జగన్‌కు దక్కలేదు. ఇప్పటికీ కేసీఆర్ కానీ, అసెంబ్లీకి మొహం చూపించేందుకు సైతం అటు జగన్, ఇటు కేసీఆర్ ఇష్టపడటం లేదు. అలాగని కంప్లీట్‌గా అసెంబ్లీని బాయ్‌కాట్ చేశారా? అంటే అదీ కాదు! శాసనసభ సభ్యత్వం పోకూడదు.. కానీ.. అసెంబ్లీకి మాత్రం వచ్చేది లేదు.. అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అంటే ఇది దృఢ నిశ్చయం కానే కాదని తేలిపోతున్నది. ఇదో పెద్ద డ్రామా లాగానే కనిపిస్తున్నది. మధ్యమధ్యలో అటెండెన్స్ వేయించుకుంటే చాలన్న ధోరణితో మేకపోతు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని, తద్వారా తమ గొంతును అణచి వేయాలనుకుంటున్నారని జగన్ కారాలు మిరియాలు నూరుతున్నారు. అయితే.. ప్రతిపక్ష హోదా ఉండాలంటే కనీసం పదిశాతం సభ్యులను కలిగి ఉండాలనే సంప్రదాయాన్ని అధికార టీడీపీ ప్రస్తావిస్తుంది. గతంలో 151 మంది ఎమ్మెల్యేలు ఉన్న వైసీపీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 11 కు పరిమితమైంది. దీనిని ఏపీ ప్రభుత్వం సావకాశంగా



జగన్ కానీ కింద పడ్డా తమదే పై చేయి అన్నట్టు వ్యావహరిస్తున్నారని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తమ ప్రత్యర్థులను గుర్తించేందుకు కూడా ఇంకా వారికి మనసొప్పడం లేదని చెబుతున్నారు. 'రాష్.. నాకు ప్రతిపక్ష హోదా ఇస్తేకానీ అసెంబ్లీకి రాను.. అని జగన్ మొండికేశారు. ఇటు కేసీఆర్ సైతం నేనేంటి? అసెంబ్లీకి వచ్చి మీ మాటలు వినేదేంటి? అన్న ధోరణిలో ఉన్నారు. ఆయన కొడుకు కేటీఆర్ అయితే.. ఆ మాట నేరుగానే చెప్పేశారు. ఇది ప్రజలిచ్చిన తీర్పును గౌరవించడమా? అవమానించడమా?' అని ఒక విశ్లేషకుడు వ్యాఖ్యానించారు. మొన్నటిదాకా తాను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన చంద్రబాబు ముందు కూర్చునేందుకు ఇష్టం లేకనే అసెంబ్లీకి జగన్ దుమ్మా కొడుతున్నారన్న వాదనలు ఉన్నాయి. 'తెలంగాణలో మొన్నటిదాకా రేవంత్‌రెడ్డిని బుడ్డర్‌ఖాన్ అంటూ ఆఖరుకు బాడీ షేమింగ్‌కు కూడా నాటి బీఆర్ఎస్ నాయకులు పాల్పడ్డారు. రేవంత్‌రెడ్డిని అర్ధరాత్రి ఆయన బెడ్‌రూమ్ తలుపులు పగలగొట్టుకొని అరెస్టు చేసిన వీడియోను ఫన్నీగా మార్చేసి సోషల్ మీడియాలో దారుణ ట్రోలింగ్ చేశారు. అక్కడ ఏపీలో కళ్ల నిండా కసి, ద్వేషం, అహంకారం నింపుకొని అసెంబ్లీలో జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలు మాట్లాడారు. నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు కంట కన్నీరు తెప్పించేంత దుస్సాహసానికి ఒడిగట్టారు. వ్యక్తిత్వ హననాలకు తెగించారు. నోరు తెరిస్తే బూతులే తప్ప మాటలు రాని ఎమ్మెల్యేలతో నానా మాటలు అనిపించారు' అని ఆయన గుర్తు చేశారు. 'ఇప్పుడు సీన్ తిరగబడిన తర్వాత గాంభీర్యం ఒలికిస్తున్న పరిస్థితిని రెండు రాష్ట్రాల ప్రజలు నిశ్చేష్టులై చూస్తూ ఉండిపోతున్నారని ఆయన చెప్పారు. కేసీఆర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత 2024 ఫిబ్రవరిలో ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అప్పటి నుంచి కేవలం రెండుసార్లు ఆయన సభకు హాజరయ్యారు. అటు ఏపీలో జగన్ 2024 మధ్యలో పులివెందుల ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఒక్కసారే సభకు హాజరయ్యారు. ఫిబ్రవరి 25, 2025న గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగం సమయంలో కాసేపు వచ్చి వెళ్లిపోయారు. వైసీపీ గెలిచిన ఎమ్మెల్యేల సంఖ్యతో జగన్ సభలో ఉన్న సమయాన్ని టీడీపీ నేతలు పోల్చుతూ సెటైర్లు వేశారు. ఇటు తెలంగాణలో ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కు ఒక గది, దాని బయట నేమ్ ప్లేట్ కూడా ఉంటుంది. అయితే.. తగిన సంఖ్యాబలం లేని కారణంగా ఏపీలో జగన్ కు ఆ అదృష్టం దక్కలేదు. ఒక సాధారణ ప్రతిపక్ష పార్టీ గానే ఉండాల్సి వస్తున్నది. ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా.. అధికార పక్షం నుంచి బలవంతంగానైనా దానిని సాధించుకునే ప్రయత్నాలను వైసీపీ ముమ్మరం చేసింది. ఇప్పటికే ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కూడా చేరింది. జగన్‌ను ప్రతిపక్ష నేతగా గుర్తించేలా స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఫ్యాన్ పార్టీ నేతలు పిటిషన్ కూడా దాఖలు చేశారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే అధిక సమయం మాట్లాడే అవకాశం వస్తుందని, అది గిట్టకే చంద్రబాబు తనకు ఆ హోదా తీసుకున్నది. కేసీఆర్, జగన్ ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల్లో ఒక్కసారి మాత్రమే వచ్చారు. దీని వెనుక అనర్హత వేటును తప్పించుకోవడం అనే వ్యూహం ఉన్నదనే చర్చ నడుస్తున్నది. సభకు రాని వారిపై అనర్హత వేటు పడే అవకాశం ఉందని స్పీకర్, డిప్యూటీ స్పీకర్ చేసిన హెచ్చరికలతో అంతదాకా పరిస్థితిని తెచ్చుకోవడం ఇష్టం లేకనే జగన్ బడ్జెట్ సమావేశాలకు హాజరైనట్టు కనిపిస్తుంది. సభా కార్యక్రమాలకు వరుసగా 60 రోజులు దూరంగా ఉంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 190 ప్రకారం అనర్హత వేటు పడుతుందని డిప్యూటీ సీఎం రఘురామకృష్ణం రాజు ప్రకటించడంతో జగన్ సహా దుమ్మా ఎమ్మెల్యేలకు చురుకు తగిలినట్టుంది. మరోవైపు తెలంగాణలో కేసీఆర్ సభ్యత్వాన్ని తొలగించాలంటూ ఏకంగా ఫిర్యాదులు చేసేదాకా వెళ్లింది. ప్రభుత్వ డబ్బుతో పదవిని అనుభవిస్తూ అసెంబ్లీకి రాని కేసీఆర్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. ఈ విషయం కూడా కోర్టులకు చేరింది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరై తన విధులను నిర్వర్తించని పక్షంలో ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ హైకోర్టులో ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్స్‌కు చెందిన విజయ్‌పాల్ రెడ్డి పిల్ దాఖలు చేశారు. అయితే.. బీఆర్ఎస్ వర్గాలు మాత్రం సమయం కోసం చూస్తున్నారని, తగిన సమయం చూసుకుని రేవంత్ పై అస్త్రశస్త్రాలతో దాడికి సిద్ధమవుతారని చెబుతున్నాయి. ఇవన్నీ గమనిస్తున్న రెండు రాష్ట్రాల ప్రజలు.. సరిపోయింది మీ ఇద్దరికీ.. సాగుతుంది మీకలా.. అంటూ మూతి వంకర్లు తిప్పుతున్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలో రంజాన్ సందర్భంగా మసీదు వద్ద ముస్లిం సోదరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, జడల చిన్న మల్లయ్య, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఉగాది అంటే తరాలు మారినా..తరగని సంప్రదాయయం..!

**గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు రంగారెడ్డి...!**

**మైతాభ్ ఖాన్ గూడ గ్రామంలో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు...!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే..ఆటుపోట్లను సమానంగా స్వీకరించాలనే తాత్వికతను బోధించే గొప్ప పండుగ ఉగాది అని మైతా భ్ ఖాన్ గూడ గ్రామ పెద్దలు,సీనియర్ నాయకులు రంగారెడ్డి అన్నారు.ఆదివారం శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినం సదర్భంగా పంచాంగ వేడుకను నవాబ్ పేట్ మండలం మైతాభ్ ఖాన్ గూడ గ్రామంలో గ్రామ పెద్దలు రంగారెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వేద పండితుడు,ఆచార్యులు శ్రీపాల్ పంతులు పంచాంగం చదివి వినిపించారు.పంచాంగం అనంతరం గ్రామస్తులను పండితులు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రంగారెడ్డి మాట్లాడుతూ కొత్త ఆశలు కోటి ఆకాంక్షలతో మొదలైన శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో గ్రామ ప్రజలందరికీ సకల విజయాలు కలగాలని, గ్రామంలో పడి పంటలు బాగా పండాలని కోరుకుంటునానని తెలిపారు.ఈ వేడుకలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రివర్గ విస్తరణ లో గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలునాయక్ కు చోటు కల్పించాలి:

**దేవరకొండ నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందాలంటే మంత్రి గా స్థానం ఇవ్వాలి**

**వెనుకబడిన ప్రాంతం దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించి మంత్రివర్గంలో చోటు కల్పించాలి**

**బంజారా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ లక్ష్మణ్ నాయక్.....**

**దేవరకొండ టౌన్ మార్చి 31 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ గిరిజన ముద్దుబిడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు పేదల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న వ్యక్తి నేనావత్ బాలునాయక్ అని, బాలునాయక్ కు రేవంత్ రెడ్డి క్యాబినెట్ విస్తరణలో మంత్రి స్థానం కల్పించాలని బంజారా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కేతావత్ లక్ష్మ నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో ఒక గిరిజన మంత్రిగా ఎమ్మెల్యే బాలునాయక్ కావాలని దేవరకొండ నియోజకవర్గ



ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లే దిశగా ఎమ్మెల్యే బాలునాయక్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అని అన్నారు. దేవకొండను అభివృద్ధి పథంలో నడిపించుటకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ అభివృద్ధిని కాంక్షించి ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుకుంటున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, బిక్కు నాయక్,దేవేందర్ పంతు లాల్, ధరం సింగ్, చందర్, గోపాల్ సింగ్, బొద్య నాయక్,పాప,లక్పతి, పాండు,లాలు బంజారా సంఘం నాయకులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుంది

**గండిపేట్(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పని చేసే వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తు నాయకులను, కార్యకర్తలను ప్రోత్సహిస్తుందని మాజీ కౌన్సిలర్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా సోమవారం ఆయనను నియమించారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిల చేతుల మీదుగా నూతన అధ్యక్షులుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం సమర్థులకే బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు. గత అనేకేళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ బలోపేతంలో తనవంతు బాధ్యత వహించానన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తాను పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని అందించిందన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులుగా తనను నియమించడం ఎంతో ఆనందాన్ని, సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నిరంతరం



ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా పాటుపడతానన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకోని ముందుకు సాగుతామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో జరగనున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి విజయం కోసం కష్టపడి పని చేయనున్నామన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ మరింత పటిష్టం చేస్తామన్నారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 1-4-2025


# ఉగాది పురస్కారాలు నంది అవార్డ్-2025 అందుకున్న కొర్ర కిషన్ నాయక్

**శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ వారు సత్కారం**

**స.హ. చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు %డ% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్**




**దేవరకొండ డివిజన్ మార్చి 31 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించి పరిపాలన వ్యవహారాలలో గోప్యతను నివారించే ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు చట్టం, సమాచారాన్ని ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అయితే సమాచారాన్ని పొందడం కూడా పౌరుల యొక్క హక్కు అని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపక%డ%రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కొత్త తండా కు చెందిన కొర్ర కిషన్ నాయక్ కు శనివారం నాడు హైదరాబాదు నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు %డ% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కు 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ %డ% ఉగాది పురస్కారాలు అవార్డు-2025 ను సొసైటీ ఫౌండర్%డ%చైర్మన్ సినిమా యాక్టర్ల చేతుల మీదుగా నంది అవార్డును అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.....సమాజ పరిరక్షణ కోసం సమాజంలోని సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉండాలన్న ఆకాంక్షతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల కోసం ప్రశ్నిస్తూ ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ప్రజల కోసమే పని చేయాలని ప్రజల కోసమే చట్టాలు రూపొందించబడ్డాయని అని ప్రజల కోసమే తాను పనిచేస్తున్నా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పై 10 సంవత్సరాలుగా అవగాహనా కల్పిస్తూ,సోషల్ వర్కర్ గా పనిచేస్తూ నవ శకానికి నాంది పలుకుతూ సరికొత్త ఆలోచనలతో ప్రజల సమస్యల పరిష్కారానికై పాటుపడుతూ కులమతాలకు అతీతంగా రాజు బీద తేడా చూపక నిజాన్ని నిగ్గు తేల్చడానికి ముందుకెళ్తున్నామని అని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారితనంగా పారదర్శకంగా ఉండాలని పార్లమెంటు ద్వారా సమాచార చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ప్రజాస్వామ్య భారతదేశంలో సమాచారం తెలుసుకునే హక్కు సామాన్యుని రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిగణిస్తున్న సందర్భంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఈ అవార్డు స్ఫూర్తితోనే మరింత ముందుకెళ్తూ ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు.



# ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన రాజ్ కుమార్ రెడ్డి

**నారాయణపేట ఈద్గా వద్ద రంజాన్ వేడుకలు**

**నారాయణపేట, క్రైమ్ మిర్రర్:** రంజాన్ పర్వదినం సందర్భంగా నారాయణపేట పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పండుగలు అన్ని వర్గాల ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం పెద్దలను శాలువలతో రాజ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోలీస్ పటేల్ సుదర్శన్ రెడ్డి, శివరాజ్, రుద్రారెడ్డి, గోపాల్, కృష్ణయాదవ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, హన్మంతు, బసుదే అశోక్, మేంగ్జి నందుకుమార్, అనిల్, ఎం.సంతోష్, చామకూర నగేష్, నగరి నాగురావు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతిరూపం

**☞ చిట్యాల మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** రంజాన్ మాసం ప్రతి మనిషిలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని చిట్యాల మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు మొహమ్మద్ జహంగీర్ ఫాతిమా అన్నారు. రంజాన్ పర్వదినాన్ని తన నివాసంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధపార్టీల నాయకులు పలువురు ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో తరాబీ ప్రార్థనలతో ఎంతో పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు మొహమ్మద్ జాహేద్, మొహమ్మద్ షాహేద్, మొహమ్మద్ ఆసిఫ్, అమాన్, ఫరాన్, ఫాజ్, ఇంతియాజ్, అజ్జీమ్, కిషన్ లాడ్ ఖాధియన్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలి...!

**☞ బీఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్...!**

**☞ మాజీ కో ఆప్షన్ సభ్యుడికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్...!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని బీఆర్ఎస్ పార్టీ నవాబుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంత కుమార్ అన్నారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ గృహానికి వెళ్లి ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని చెప్పారు.అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు.సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ఉందని తెలిపారు.బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్...!



**ఏక్ మామిడి మాజీ సర్పంచ్ రఫి..!**

**ఘనంగా ఏక్ మామిడిలో రంజాన్ వేడుక..!**

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రంజాన్ పండగ ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని మాజీ సర్పంచ్,ఏక్ మామిడి మజిత్ కమిటీ అధ్యక్షులు రఫి అన్నారు.సోమవారం రంజాన్ ను పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలం ఏక్ మామిడి శివారులోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రార్థన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, ఏక్ మామిడి మజిత్ కమిటీ అధ్యక్షులు రఫి మాట్లాడుతూ భిన్న మతాలు, విభిన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకాత్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంత భాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది,మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్..



**దేవరకొండ టౌన్ మార్చి 31 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు దేవరకొండ పట్టణ పరిధిలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.....పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమనని, రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.. ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు.. ముస్లిం మైనార్టీలు తన జీవితాన్ని సాధ్యాన్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మించ చేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతమని ఎమ్మెల్యే అన్నారు. మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త దేవేందర్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, పిఏసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీముద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్, ఉపాధ్యక్షులు ఖదీర్, యండి నజీర్, ఎలియజ్ బాబా, బురాహోద్దీన్,మాజీ ఎంపీపీలు జాని యాదవ్, ఏడ్డుల గోవింద్ యాదవ్,బిక్కు నాయక్,సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,మాజీ కౌన్సిలర్లు భూదేవి సైదులు, రైస్, తౌఫిక్,యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ఆధ్వర్యంలో సన్మానం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నేటి రచనలు సమాజ అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల లో సోమవారం నాడు డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ల ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రతిభ గల వారిని గుర్తించి సన్మానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్ సాధించి, ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్ గా ఉద్యోగం పొందిన వట్టిమర్తి గ్రామానికి చెందిన నర్రా ప్రవీణ్ రెడ్డి,ప్రమోద సాహితీ సమితి ద్వారా ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్టులు, కవి,రచయిత లు పాటి మోహన్ రెడ్డి,మిర్యాల ప్రకాష్, ఉపాధ్యాయ వృత్తి నుండి లెక్చరర్ గా ఉద్యోగం పొందిన దాసరి శ్రీరాములు,పలు సేవా కార్యక్రమాలు చేసి మనం ఫౌండేషన్ ద్వారా డాక్టరేట్ అవార్డు పొందిన బొడ్డు బాబూరావు లను శాలువాలతో సన్మానించారు.పలు రంగాల్లో ప్రతిభ చూపిన వారికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం కల్పించాలని కోరారు.సన్మాన గ్రహీతలు నర్రా ప్రవీణ్ రెడ్డి, పాటి మోహన్ రెడ్డి ,మిర్యాల ప్రకాష్ లు మాట్లాడుతూ తెలివి తేటలు ఎవరి సొత్తు కాదని,ఏ రంగమైనా కష్టపడిన వారికి తగిన ఫలితం ఉంటుందని అన్నారు.సేవలకు గుర్తించి సన్మానం జరిపే యువజన, విద్యార్థి విభాగాల నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, బూరుగు గోపి,ఐతరాజు యాదయ్య, గాదె ఎల్లేష్, సిపిఎం నాయకులు శీలా రాజయ్య, ఏళ్ల మారయ్య ,సిలివేరు యాదయ్య, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, తిరుపతి, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్ ఆద్మీ పార్టీ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులుగా పసుమర్తి శ్రీనివాస్ నియామకం

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణలో ఆమ్ ఆద్మీ పార్టీ అభివృద్ధి కోసం ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులను నియామకం చేసినట్లు తెలంగాణ ఇంచార్జి దిలీప్ పాండే ఆదేశాలు తో తెలంగాణ కన్వీనర్ దిద్ది సుధాకర్ ఒక ప్రకటన తెలియజేసారు. ఈస్ట్ జోన్ లోని జిల్లాలు జయశంకర్ భూపాలపల్లి వరంగల్ రూరల్ వరంగల్ అర్బన్ ములుగు భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం మహబూబాబాద్ ఈస్ట్ జోన్ కమిటీ సభ్యులు గా పసుమర్తి శ్రీనివాస్ సర్ర సుబ్బారావు చర్ల పాపారావు నాగుల అరవింద్ కిరణ్ రామకృష్ణ గుత్తా నాగేశ్వర్ రావును నియమించారు. జోన్ కమిటీలో స్థానం కల్పించినందుకు తెలంగాణ ఇంచార్జ్ దిలీప్ పాండే తెలంగాణ కన్వీనర్ దిద్ది సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పసుమర్తి శ్రీనివాస్.







## మహాత్మా జ్యోతిరావు పులే ఉత్సవాల ఆహ్వాన కరపత్ర ఆవిష్కరణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పులే ఉత్సవాల ఆహ్వాన కర పత్రన్ని సోమవారం రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ మహనీయుని ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షుడు కె కృష్ణమ చారి, మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, అడికే అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్, కొండల్ ముదిరాజ్, కాశీగారి యాదగిరి, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధ కృష్ణ, కొంపల్లి జగదీష్ నేత, వేముల రమేష్ , కె హరికిషన్ జి కె కిరణ్ చారి, ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిలు మామిళ్ళ మహేష్, దయానంద్, రాసారీ ప్రశాంత్ గౌడ్, యం జి విజయ్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, ఉప కోశాధికారి వర్కల చందు, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబు రావు సలహాదారులు కాసోజు మల్లేష్ చారి, స%శీ%బారపు వెంకటేష్ నేత, రాధా కృష్ణ నేత, సిరిసాల నారాయణ నేత, సురేష్, రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.





## కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ప్రారంభించిన

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పెవిలియన్ గ్రౌండ్ నందు కార్బైడ్ రహిత మామిడిపండ్ల మేళాను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. గత 13 సంవత్సరాల అనుభవంతో కామేపల్లి మండలానికి చెందిన ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ కార్బైడ్ రహిత మామిడిపండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందిస్తున్నారు. ఈ సీజన్ కు మామిడిపండ్ల కొరత చాలా ఎక్కువగా ఉందని పంట సరిగా దిగుమతి రాలేదని అన్ని రకాల మామిడి పండ్లను ఖమ్మం నగర ప్రజలకు అందుబాటులోకి సకాలంలో అందిస్తానని ఆదర్శ రైతు బానోతు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెపు వెంకటరమణ హార్టికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్**



**గండిపేట్(క్రైం మిర్రర్):** నేటి యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ శాసన మండలి చైర్మన్ కనకమామిడి స్వామిగౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగళారం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మాజీ శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ప్రముఖ సంఘ సేవకులు గోకరి అర్జున్‌గౌడ్, ఉద్యోగ సంఘాల సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్‌లను కలిసి జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, మాజీ అధ్యక్షులు పచ్చ శ్రీనివాస్, గోల్కొండ రాజ్‌కుమార్, పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, గడ్డం సామెల్, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, వెంకటరమణ, కవ్వగూడెం జనార్ధన్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## పప్పాలగూడలో ఘనంగా రంజాన్ వేడుకలు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు గండిపేట మండల పరిధిలో ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని పుప్పాలగూడ మజీద్ లో ఈద్-ఉల్-ఫితర్ పండుగ నేపథ్యంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ మేరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి బషీర్, ఇమామ్, రహీం, నూర్ ఫయాజ్, మక్బూల్, ఉస్మాన్, జానీ, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## "ఈద్-ఉల్-ఫితర్ పర్వం అందరి జీవితంలో సంతోషం, శాంతి, ఐక్యతను తీసుకురావాలి: ప్రేమ్ గౌడ్, ధనుంజయ్"

**గండిపేట్: (క్రైమ్ మిర్రర్) :** రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో పలువురు ముస్లిం సోదరులను వారి నివాసంలో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డివిజన్ సీనియర్ నాయకులు టీ. ప్రేమ్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ధనుంజయ్ మాట్లాడుతూ, "రంజాన్ పర్వదినం సమాజంలో సోదరత్వం, శాంతి మరియు ఏకతా యొక్క ప్రగటనం. ఈ పవిత్రమైన రోజు మనం మనం ఒకరినొకరు అంగీకరించి, సహనంతో, దయతో జీవించాలని గుర్తించాలి. ఈ రోజు మనందరికీ నూతన ఆశలను, సానుకూల మార్పులను తీసుకురావాలని మేము కోరుకుంటూ నమన్నారు. ఈద్-ఉల్-ఫితర్ పర్వం అందరి జీవితంలో సంతోషం, శాంతి, మరియు అదృష్టాన్ని తీసుకురావాలని ఆశిస్తున్నామన్నారు" అదే విధంగా, రంజాన్ పండుగలో శాంతి మరియు ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అన్నె శ్రీనివాస్ రెడ్డి, అంజీ గౌడ్, యంజాల శేఖర్ నేత, రామకృష్ణ రెడ్డి, జంగీర్ భాయ్, రహీమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# జైభీమ్, జై సంవిధాన్ అని ఉచ్చరించే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదు

**-హిందువులకు మాత్రమే కుటుంబ నియంత్రణనా?**



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** మనువాద బిజెపి రాజ్యాంగాన్ని కాలరాసే ప్రయత్నం చేస్తుందని భారత రాజ్యాంగం ప్రపంచానికే తలమాణికం అని కేంద్రంలోని బిజెపి కులాల పేరుతో మతాల పేరుతో విభజిస్తుందని డీలిమిటేషన్ పేరుతో కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే ఆరోపణలు సత్యదూరమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. భారత రాజ్యాంగం భారతదేశంలో నివసించే వారందరికీ ఒకే దేశం ఒకే ప్రజా ఒకే చట్టం ఉండాలి అని నిర్దేశిస్తే స్వాతంత్ర్యం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక విభజించి పాలించు అనే సిద్ధాంతాన్ని పాటించిందని అందుకే కాంగ్రెస్ పార్టీ దేశాన్ని మూడు ముక్కలు చేసిందని అన్నారు. స్వతంత్ర భారతదేశంగా ఏర్పడిన తర్వాత కూడా దేశంలో 370 ఆర్టికల్ ఎందుకు రాజ్యాంగంలో రాయబడిందో దానికి కారకులు ఎవరో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలని అన్నారు. 1975 లో ఏమర్జెన్సీ విధించిన అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ స్వామి నారాయణ్ చేతిలో ఓడిపోగానే ఏమర్జెన్సీ ప్రకటించి దేశ పౌరుల హక్కులను కాలరాసిందని అది భారత ప్రజాస్వామ్యానికి విఘాతమని అలాంటప్పుడు జై భీమ్ అని ఉచ్చరించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక బాబా సాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూ. చ తప్పకుండ పాటిస్తూ భారత రాజ్యాంగాన్ని రక్షిస్తు 1975లోఎమర్జెన్సీలో రాజ్యాంగానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీకి భారత రాజ్యాంగం గురించి మాట్లాడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగ రచన సంఘం అధ్యక్షులు డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ గొప్ప జాతీయవాది అని అలాంటి వ్యక్తి నెహ్రూ ప్రధానమంత్రి అయ్యాక చెప్పితే 370 ఆర్టికల్ రాయలేదని 1952లో జరిగిన పార్లమెంట్ ప్రత్యక్ష ఎన్నికల్లో నెహ్రూ ఇంట్లో పనిచేసే వ్యక్తిని పోటీకి దింపి ఓడించింది నిజం కాదా అని ప్రశ్నించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో భారతరత్న ప్రకటించి ఎందుకు ఇవ్వలేదని ఇదేనా మీకు అంబెడ్కర్ పట్ల రాజ్యాంగం పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం అని ప్రశ్నించారు. మహాత్మా గాంధీకి కాంగ్రెస్ హయాంలో ఎప్పుడు కూడా మహాత్మా అనే బిరుదు మంజూరు చేయలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ స్వలాభం కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాందికి తోక జోడించారని అన్నారు. డీలిమిటేషన్ గురించి మాట్లాడే బిఆరెస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దక్షిణ భారత దేశంలో మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసి మిగతా మతస్తులకు చేయనప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులకు భారత రాజ్యాంగం, ఒకే చట్టం, ఒకే న్యాయం అనే విషయాలు వర్తిస్తాయని గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఒకవేళ ముస్లింలకు ప్రత్యేక చట్టం కావాలి అనుకుంటే రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్ వ్యతిరేక మహా ధర్నా లో పాల్గొన్న అడ్వకేట్ సాదిక్ షేక్

**-సమ్మాన్ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్**




**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు ఖాలీద్ సైఫుల్లా రెహ్మాని జనరల్ సెక్రటరీ మౌలానా ఫజ్లూర్ రహీం ముజద్దిది అధ్యక్షతన కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్ 2024 కి వ్యతిరేకంగా విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా నిరసన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అడ్వకేట్ సాదిక్ షేక్ మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్ ను ప్రవేశ పెట్టడం బిల్ పై జేపీసీ కమిటీ ని వేయడం కమిటీ రిపోర్ట్ రాజ్య సభ లో పాస్ అవడం మనందరికీ తెలిసిందే. కేంద్ర బిజేపి ప్రభుత్వం ఎన్డీఏ భాగస్వాములు గా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బీహార్ ముఖ్య మంత్రి నితీశ్ కుమార్ చిరాగ్ పాశ్వాన్ తదితరుల మద్దతు తో బిల్ పాస్ చేసే కార్యాచరణ లో భాగం కాకూడదని ముస్లిం పర్సనల్ లా సభ లో కోరడం జరిగింది. బిల్లు ని వ్యతిరేకించాలని మద్దతు ఇవ్వకుండా వారి సెక్యులర్ భావజాలాన్ని చాటాలని ముస్లిం మైనార్టీలకు అండగా నిలవాలని సాదిక్ షేక్ కోరారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్ వల్ల వక్ఫ్ ఆస్తుల ఉనికికే ప్రమాదం పొంచి ఉంది. ఆస్తులను కాపాడుతామని కొత్త చట్టాల ద్వారా మభ్య పెడుతూ ఇటు కార్పొరేట్ శక్తులకు ఆస్తులను ధారాదత్తం చేయడానికి హిందుత్వ వాదులను సంతోష పర్చడానికే బిల్లు ను బలవంతంగా రుద్దడం జరుగుతుందని అడ్వకేట్ సాదిక్ అభిప్రాయం వ్యక్తపరిచారు. వక్ఫ్ బై యూజర్ ను విచ్ఛిన్నం చేయడం ద్వారా 50 శాతం ఆస్తులు బోర్డు కోల్పోతుంది అని ఇద్దరు ముస్లిమేతర మెంబర్లను వక్ఫ్ బోర్డు లో సభ్యులుగా చేర్చడం సర్వే కమిషన్ లో కలెక్టర్ లకు అపరిమిత అధికారాలు కల్పించడ లిమిటేశన్ ఆక్ట్ తదితర సవరణలు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 14, 25, 26 ల ధిక్కరణ క్రిందకి వస్తుంది అని సాదిక్ షేక్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో బిల్లు ను స్వీకరించేది లేదని బడ్జెట్ సెషన్ లో బిజెపి బిల్లు నీ పాస్ చేయడానికి అవలంబిస్తున్న తీరుని బట్టి నిరసనలను తీవ్రతరం చేస్తామని సాదిక్ షేక్ తెలిపారు. %వా%సొసైటీ ఫర్ ఆల్ ముస్లిం మైనారిటీస్ అభివృద్ధి మరియు న్యాయ్ సమ్మాన్ ఎన్జీవో సంస్థ ద్వారా వక్ఫ్ చట్ట సవరణ బిల్ ప్రమాదాల గురించి ముస్లిం సమాజాన్ని చైతన్య పర్చడానికి అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అడ్వకేట్ సాదిక్ షేక్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శు క్రవారం జుమ్మతుల్ విదా నమాజులో నల్ల రిబ్బన్ లు ధరించి ఎన్నో కోట్ల మంది ముస్లిం సోదరులు వక్ఫ్ చట్ట సవరణ బిల్ కి వ్యతిరేకంగా నిరసన ఉద్యమంలో పాల్గొనీ విజయవంతం చేశారని అలాగే రంజాన్ పండుగ పర్వ దినాన ఈద్ నమాజ్ లో కూడా నల్ల రిబ్బన్ లు ధరించి నిరసనలు తెల్పాలనీ సాదిక్ షేక్ పిలుపునిచ్చారు. విజయవాడ ధర్నా చౌక్ లో జరిగిన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు మహా ధర్నా నిరసన కార్యక్రమం లో అన్ని జమాతుల పెద్దలు ముస్లిం ప్రజా సంఘాల నాయకులు వివిధ పార్టీల వక్తలు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రతి ఒక్కరికీ పేరు పేరునా సమ్మాన్ ఎన్జీవో తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తు లో ఇలానే ఐక్యంగా పోరాటం చేసి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణ కు దళితులు మైనారిటీల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ముందుకు రావాలని అడ్వకేట్ సాదిక్ షేక్ కోరారు.

## రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్



**గండిపేట్: ( క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో ఈ రోజున ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక ముస్లిం సోదరులతో కలిసి వారి నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రంజాన్ పండుగ మానవత్వం, దయ, అనుకంప మరియు శాంతి యొక్క సందేశాలను మనలో నింపుతుంది. ఈ పండుగ మన జీవితంలో సద్బుద్ధి, మర్యాద మరియు పరస్పర గౌరవాన్ని పెంచుతుంది. ప్రతి మనిషి గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ పండుగ ఒకటే పరిమితి కాకుండా, ప్రపంచంలో ప్రతి మతాన్ని గౌరవిస్తూ, సమాజంలో శాంతి మరియు సమన్వయాన్ని నిర్మించడానికి మేము ప్రేరణ పొందాలి. ఈ సందర్భంగా, మనం అన్ని కులాలు, మతాలు, జాతుల మధ్య శాంతి మరియు ఐక్యతను పెంచాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన వారితో మరింత సమాజ సేవా కార్యక్రమాలపై చర్చించారు.

## టోల్ ఫీజుల రేట్లు పెంచకుండా చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** జాతీయ రహదారులపై టోల్ ఫీజులు తగ్గిస్తుంటే ,ఓ ఆర్ ఆర్ పై టోల్ చార్జీలో పెంచడం చాలా అన్యాయం తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో రవాణా రంగం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల వల్ల గూడ్స్ వాహనాల రవాణా రంగం రోజురోజుకు నిర్జీరమైపోయే ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం లేక బిజినెస్ లేక చిన్న చిన్న వ్యాపారస్తులు వ్యాపారం లేక ఇబ్బందులు పడుతున్నారు మరి హైదరాబాద్ ఓఆర్ఆర్ పై భారీ వాహనాలకు కిలోమీటర్ 70 పైసలు పెంచుతామనడం చాలా అన్యాయం దేశంలో రవాణా రంగాన్ని బలోపేతం చేయనికి కాలం తీరిన టోల్ గేట్లను ఎత్తివేసి టోల్ ఫీజులు రేట్లు పెంచకుంట చర్యలు చేపట్టాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకొని కృషి చేస్తేనే దేశం బాగుపడుతుంది అన్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని అడ్డుకుంటాం : బిఆర్ఎస్ వై రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని అదాని సంస్థలకు అప్పజెప్పే ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పై కేసులను ఎత్తివేయాలని అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ డిమాండ్ చేశారు. 400ఎకరాల భూమిలో పండగ రోజు సెలవు రోజుల్లో పదుల సంఖ్యలో జెసిబి లు ప్రొక్లైన్లతో నిర్విరామంగా చదును చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. భూములు అమ్మ వద్దని హైకోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ పనులు ప్రారంభించడం అంటే రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఉల్లంఘనకు పాల్పడినట్లు అవుతుందని తక్షణమే అక్కడి పనులను నిలిపివేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. పర్యావరణాన్ని కలుషితం చేసే విధంగా ప్రకృతిని విధ్వంసం చేస్తూ ప్రజా పాలన అని చెప్పి అధికారంలోకి వచ్చి పోలీస్ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. జెసిబి లతో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఇష్టం వచ్చినట్లుగా ఇష్టా రాజ్యాంగ అరెస్టులు చేయడం, ఏ పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారో ఎందుకు తరలిస్తున్నారో సరైన సమాచారం ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్య అని అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసుల దమనకాండ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. విద్యార్థునులు అని చూడకుండ మగ పోలీసులు కూడా వారిని అరెస్టు చేయడం, దాడి చేయడం అత్యంత విచారకరమని వారి మీద శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని తక్షణమే ఆ ప్రతిపాదాలను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మొత్తం హైదరాబాద్ మహానగరాన్ని కలుషితం చేసే విధంగా స్వచ్ఛమైన ప్రకృతిని సహజ సంపదను విధ్వంసం చేస్తూ రాత్రికి రాత్రి వేలాదిగా చెట్లను కూల్చివేసి అందులో ఉన్నటువంటి జీవరాశులను తరిమివేసి అత్యంత క్రూరమైనటువంటి చర్యలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. యూపీలో బుల్డోజర్ పాలన అని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో జే సి బి పాలన కొనసాగిస్తుందా అని ప్రశ్నించారు. హైకోర్టు జోక్యం చేసుకుని తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిలో ప్రభుత్వం జోక్యం ఉండకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థులను అకారణంగా లాఠీచార్జి చేసి అరెస్టు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు పూర్తిగా సంఘీభావం ప్రకటిస్తూ తెలంగాణలోని ప్రతి పల్లెకు ఈ భూముల అమ్మకానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలని తెలంగాణ సమాజమంతా విద్యార్థుల వైపు నిలబడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# పేదోళ్ల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం....పేదోళ్లకు సన్న బియ్యం పథకం

**దేశంలో మరక్కడా లేని పథకం**

**పేదోళ్లను శ్రీమంతుల దరి చేర్చిన సీఎం రేవంత్ రెడ్డి**

**నేటి నుండి అమలయ్యే పథకం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఉండాలి**

**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**



**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదోళ్ల పక్షపాతి ప్రభుత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా వైట్ రేషన్ కార్డుదారులకు ఇచ్చే దొడ్డు బియ్యం కు బదులు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. శ్రీమంతులు తినే సన్న బియ్యం ఇకపై పేదలూ సైతం తింటారని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉగాది పండగ రోజు ఈ పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకే ఈ సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పండగలకే కాదు.. ప్రతిరోజూ పేదలకు తెల్ల అన్నం తినాలని ఆయన ఆకాంక్షించారు. పేదలకు ఆహార భద్రత కోసమే ప్రజాపంపిణీ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. పీడీఎస్‌ను 70 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అమలు చేసిందని స్పష్టం చేశారు. పేదలు దొడ్డు బియ్యం తినడం లేదని మిల్లర్ల మాఫియాలోకి వెళ్తోందని విమర్శించారు. దొడ్డు బియ్యంతో ఏటా రూ.10 వేల కోట్ల దోపిడీ చేస్తున్నారని సతీష్ రెడ్డి వివరించారు. ఈ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. ఇది తెలంగాణ ప్రజల అదృష్ణమని ఆయన అభివర్ణించారు. సన్న బియ్యం ఇస్తామని ప్రచారం చేసుకున్న గత ప్రభుత్వం ప్రజలకు దొడ్డు బియ్యం ఇచ్చిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఇస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయా ప్రాంతాలలోని రేషన్ షాపుల వద్ద కు వెళ్లి సన్న బియ్యం పథకం గురించి లబ్ధిదారులకు వివరించాలని కోరారు.



## హుజూర్నగర్ లో జరిగే ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**కోదాడ మార్చి 30 ( క్రైమ్ మిర్రర్) :** కోదాడ: హుజూర్ నగర్ లో ఆదివారం జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్నేని బాబు నాయకత్వంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్ళినారు ఈ సందర్భంగా స్థానిక శకుంతల థియేటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ,ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ లో ముఖ్యమంత్రి సభకు కోదాడ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం కోదాడ పట్టణ పురవీధులలో బైక్, కారుల ర్యాలీ కొనసాగి గాంధీనగర్ మీదుగా మార్కెట్ కమిటీ కి చేరుకొని అక్కడి నుండి హుజూర్నగర్ తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో వంటి పులి వెంకటేష్ గంధం పాండు పంది తిరుపతయ్య ఖాజా ,వంటిపులి శీను, నెమ్మాది ప్రకాష్ బాబు, దేవమణి ,చందు నాగేశ్వరరావు ,కృష్ణారావు భాస్కర్ తదితరులు ,పాల్గొన్నారు

## పేద ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలి

**ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న బిజెపి నాయకులు**



**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వావిలపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పెన్షన్, మహాలక్ష్మి పథకం,ప్రతి మహిళకు ఇస్తామన్న హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చన బోయిన దేవేందర్ ,మధుసూదన్ రెడ్డి, తంగళ్ళ సత్తయ్య, భాస్కర్ నర్సింహ, సూరపల్లి శివాజీ, వంగరి రఘు, ఆతుకూరి రాములు,జక్కర్తి బిక్షపతి, జక్కలి రాజు, ఆతుకూరి గిరి,ఉప్పుగుల గిరి, మెరుగు సైదులు, బండ లింగస్వామి,, జక్కర్తి నరసింహ, పులకరం లింగస్వామి, బుగ్గల రాములు, నవీన్, రామకృష్ణ, వెంకటేష్, నాని తదితరులు పాల్గొన్నారుద

## పేద ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలి

**ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న బిజెపి నాయకులు**

**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని వావిలపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పెన్షన్, మహాలక్ష్మి పథకం,ప్రతి మహిళకు ఇస్తామన్న హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బచ్చన బోయిన దేవేందర్ ,మధుసూదన్ రెడ్డి, తంగళ్ళ సత్తయ్య, భాస్కర్ నర్సింహ, సూరపల్లి శివాజీ, వంగరి రఘు, ఆతుకూరి రాములు,జక్కర్తి బిక్షపతి, జక్కలి రాజు, ఆతుకూరి గిరి,ఉప్పుగుల గిరి, మెరుగు సైదులు, బండ లింగస్వామి,, జక్కర్తి నరసింహ, పులకరం లింగస్వామి, బుగ్గల రాములు, నవీన్, రామకృష్ణ, వెంకటేష్, నాని తదితరులు పాల్గొన్నారు

## మనిషిలోని ద్వేష భావాన్ని, అధర్మాన్ని రూపు మాపే గొప్ప పండుగ రంజాన్





- **పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్ను పాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్ నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదర సొదరీమణులకు రంజాన్ పండుగ మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని కోరుకుంటు స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలియచేసి, వారు ఇచ్చిన కుటుంబ ఆథిత్య విందులో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, పండుగజరుపుకుంటున్న ముస్లింలందరికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యాలను అల్లా ప్రసాదించాలని కోరుకున్నట్టు తెలిపారు. ముస్లింలు బంధుమిత్రులతో కలిసి సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా మత సామరస్యం వెల్లువిరుస్తు ఉంటాయాన్ని, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని కులాలకు మతాలకి న్యాయం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ జమీర్ సహాబ్, నరసింహ యాదవ్, సుంకన్న, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, శ్రీకాంత్ ముదిరాజ్, శేఖర్ గజానంద్, అంజి రెడ్డి, మస్తాన్ రెడ్డి, నజీర్, కొమ్ము బాబు, శ్రీధర్, శేషగిరి, కళ్యాణ్, పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కృషిచేయాలి...!

**వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి...!**

**జిల్లా అధ్యక్షుడికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ పత్తేపురం ప్రభాకర్ రెడ్డి...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రానున్న స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం నూతనంగా జిల్లా అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డిని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పత్తేపురం ప్రభాకర్ రెడ్డి,మరికొంత మంది నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్? ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని,ఇదే మంచి అవకావమని,వికారాబాద్ జిల్లాలో భారతీయజనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషిచేయాలని అన్నారు.ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పత్తేపురం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థాగత విషయాల్లో పార్టీ అధిష్టాన నిలయం తుది నిర్ణయమని,ఆ నిర్ణయాన్ని నాయకులు,కార్యకర్తలు తప్పకుండా ఆహ్వానించాలని అదే బిజెపి సిద్ధాంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియాకు కన్వీనర్ సంతోష్ కుమార్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,నవాబుపేట మండల బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్,యువ మోర్చా కార్యదర్శి సాయి ముదిరాజ్, నవాబ్ పేట బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక

**టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్**



**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలం జనగాం గ్రామంలో ఈదుల్ ఫితర్ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులు స్థానిక ఈద్గాలో రంజాన్ వేడుకలను సామూహిక ప్రార్థనలు చేసి ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు మహ్మద్ రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయ, సహనం, సంతోషాల కలయికే రంజాన్ మాసం అని మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అన్నారు.అల్లా మీకు శాంతి,శ్రేయస్సును ప్రసాదించాలనీ ఈ రంజాన్ పండుగా అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరులందరికి ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, ఈద్గా కమిటీ చైర్మన్ మహ్మద్ ఖాలెక్,మజీద్ కమిటీ సదర్ మహ్మద్ మునీర్,నాయబ్ సదర్ మహ్మద్ ఎజాస్,మైనార్టీ నాయకులు చాంద్ సాబ్,మహ్మద్ ఉస్మాన్,మహ్మద్ జానీ,కరీం సాబ్,ఖాసీం సాబ్,భువనగిరి ఫేరోజ్ భాయ్, నజీర్, అహ్మద్, సలీం, రహీమ్, మదార్, గాలిబ్, జిలానీ,అఖిల్ అబ్బు,ఆదిల్ పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా అపోలో రీచ్ హాస్పిటల్ సేవా కార్యక్రమం

క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ : పవిత్ర రంజాన్ సందర్భంగా మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ ముస్లిం సోదరుల కోసం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఉపవాసదారులకు,ప్రయాణికులకు ఉచితంగా తాగునీరు పంపిణీ చేసి, సేవా గుణాన్ని చాటుకుంది.స్థానిక బంగారిగడ్డ ఈద్గా వద్ద హాస్పిటల్ ఆధ్వర్యంలో మంచినీళ్ల పంపిణీ చేయగా, రోడ్డుపై ప్రయాణించే ప్రజల కోసం కూడా నీటి సరఫరా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రతినిధి తిరునగర్ అభిజిత్ మాట్లాడుతూ..రంజాన్ మాసంలో ఉపవాసదారులకు సహాయం చేయడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పాల్గొని, హాస్పిటల్ నిర్వహించిన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్పొరేట్ వైద్యం తక్కువ ఖర్చుతో పేదలకు అందించేందుకు అపోలో రీచ్ ఆస్పత్రి ఎప్పుడూ ముందుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాక్దుం పాషా, మున్సిపల్ మాజీ ఫ్లో లీడర్ ఎండి ఇలియాజ్, బాలే షహీద్, హాబీబ్, బుల్లెట్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను సన్మానించిన పలువురు నేతలు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** సీపీఐ జిల్లా కార్యదర్శి మరియు ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం ను సోమవారం రోజు మండల పరిధిలోని ఎలగలగూడెం గ్రామములో మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,మాజి కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ లతో పాటు వివిధ సంఘాల పలువురు నాయకులు సాధారణంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..మునుగోడు మండలానికి చెందిన బీసీ నాయకుడు ఎమ్మెల్సీ కావడం గర్వకారణం అన్నారు..వివిధ పార్టీల, సంఘాల నాయకులు,సర్పంచులు బిమనపల్లి సైదులు,సూరిగి చలపతి, బూడిద లింగయ్య యాదవ్, మందుల సత్యం,,జిట్టగోని యాదయ్య, పందుల భాస్కర్, తీరందాసు శ్రీను,తీర్పాటి వెంకటేశ్వర్లు,నర్సింహ పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం ఇదేనా...?

**డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్**



**సంస్థాన్ నారాయణపూర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై అత్యంత క్రూరంగా వ్యవహరించిన పోలీసులు. పోలీసుల నిర్బంధంలో యూనివర్సిటీ విద్యార్థులు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న యూనివర్సిటీ భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్ను పడింది డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగోని అమరేందర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3నెలల్లోనే రాజేంద్రనగర్ లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారు. ఇప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమి వేలం వేస్తున్నారు. ప్రభుత్వ భూమి ఎక్కడ లేదా విశ్వ విద్యాలయాలకు కేటాయించిన చోటే ఉందా..? ప్రభుత్వ భూములను పెద్ద పెద్ద కార్పొరేట్ లకు అప్పనంగా అప్పచెప్తూ విజ్ఞాన వంతులను తీర్చిదిద్దాల్సిన విద్యాలయాల భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది. రంగారెడ్డి జిల్లాలో భూములు అత్యంత విలువైనవి. రేవంత్ రెడ్డి కి దమ్ము ఉంటే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో ఉన్న రామోజీ సిటీ యాజమాన్యం 370 ఎకరాల భూమి కాజేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఆ భూమిని కాపాడండి. అలాంటి దోచుకునే వారిని ఏమి చేయాలని ప్రభుత్వం, రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని నిరసనలు విద్యార్థుల ఆనీ చూడకూడ ఈడ్చుకెళ్తు. అరెస్టులు చేయడమేనా ప్రజా ప్రభుత్వం అంటే. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను కడుతున్నాం అని జబ్బలు చేర్చుకునే ప్రభుత్వం ఈ భూమి ఎందుకు వేలం వేస్తుందో. నరం లేని నాలుక బై మేము ఏమైనా మాట్లాడతాం అన్నట్టే ఉంది రేవంత్ ప్రభుత్వం తీరు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి. భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి.

## మంత్రివర్గం విస్తరణలో మాదిగలకు, ఉప ముఖ్యమంత్రి, మంత్రి పదవి లో స్థానం కల్పించాలి

**ఓయూ టీజీ జెఎసి చైర్మన్ సోంపంగి అఖిల్.**



**కోదాడ మార్చి 31 ( క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు, స్థానం కల్పించాలని ఓయూ టీజీ జేఏసీ చైర్మన్ సోంపంగి అఖిల్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మాదిగ జనాభా దాదాపు 48 లక్షల మంది ఉన్నారు. కానీ కానీ ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని అన్నారు. మాదిగ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి ఏకపక్షంగా ఓటు వేసిన కమ్యూనిటీ ఏదైనా ఉంటే అది మాదిగ సామాజిక వర్గమేనని అన్నారు. ఈ మంత్రి వర్గ విస్తరణలో మాదిగ సమాజానికి ఉపముఖ్యమంత్రి మంత్రి పదవి ఇవ్వని ఎడల రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మా సత్తాని నిరూపిస్తామని తెలిపారు.

## కోదాడలో ఘనంగా రంజాన్ వేడుకలు



**కోదాడ, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** కోదాడలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు ఎ ‚ ˇ ం న ం గా నిర్వహించుకున్నారు కాంగ్రెస్ పార్టీ పట్టణ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.కె అలీ భాయ్ నివాసంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు వారి కుటుంబానికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఆవుదొడ్డి ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.ద

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సోదరులు మండల కేంద్రంలోని ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేసి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబియ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు హాశం ఫారుకి మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అక్బర్ అలీ, గౌస్ ఉద్దీన్ ఖురేషి, నయీమ్ షరీఫ్, అష్రాఫ్, ఇమ్రాన్, నజీముద్దీన్ కురేషి, యూసఫ్ ఖాన్, ఇసా ఖాన్, హర్షద్ పాల్గొన్నారు.

# ఆంగ్ల సంవత్సరం వద్దు ఉగాది పండుగ ముద్దు

**రావిర్యాలలో ఘనంగా ఉగాది వేడుకలు**

**సమతా సేవా సొసైటీ ఫౌండర్ చైర్మన్ గోనెమెని మంజు కుమార్**



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)** తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలు సమతా సేవ సొసైటీ ఫౌండర్ చైర్మన్ గోనెమోనిమంజు కుమార్ ఆధ్వర్యంలో రావిరాల గ్రామ పెద్దలు కలిసి కాషాయ జెండాను ఆవిష్కరించి ఉగాది పండుగను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ..మన పండగ మన సాంప్రదాయం కట్టు బొట్టు మన హిందూ ధర్మం సనాతన హిందూ ధర్మం అంతరించిపోతున్న ఈ సమయంలో ప్రతి ఒక్కరికి గుర్తుండేలా మన ఉగాది పండగ నిర్వహించుకోవాలి డిసెంబర్ 31న.నూతన సంవత్సరం జరుపుకుంటున్నారు అది మన సంప్రదాయం కాదు హిందూ సాంప్రదాయం ప్రకారం నూతన సంవత్సరం ఉగాది పండుగ నుండి నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని అన్నారు. ఉగాది పండగ పచ్చడిని సేవించటంలో అనేక స్వాలాబాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పుంటి కూర బుచ్చిరెడ్డి,లింగం నరసింహ,ఎన్నం చంద్రారెడ్డి తోడేటి యాదిరెడ్డి,కుమ్మరి నరసింహ, తూళ్ల ప్రవీణ్ గౌడ్ పార్లకుర్ల వెంకటేష్ వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## ఉద్యోగాల సాధనలో యువతకు స్ఫూర్తి ఏలే సుభాష్ చంద్ర బోస్

**సంస్థాన్ నారాయణపుర్, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ గ్రామానికి చెందినటువంటి ఏలే నరసింహ పారిజాతల కుమారుడు ఏలే సుభాష్ చంద్రబోస్ 5 ప్రభుత్వ ఉద్యోగాలు సాదించాడు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,గ్రామానికి, ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీపడుతున్నటువంటి యువకులకు స్ఫూర్తిగా నిలిచినటువంటి సుభాష్ చంద్రబోస్ నారాయణపుర్ యువకుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.

# శివ కేశవ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీ నియామకం



**కుత్బుల్లాపూర్, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజులరామారం డివిజన్ పరిధి ఉమాదేవినగర్ లోగల శ్రీ శివ కేశవ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి నూతన కమిటీని ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గౌరవ సలహాదారులుగా స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, రావుల శేషగిరి ముఖ్య సలహాదారులుగా పేరవైన సమ్మయ్యయాదవ్, కూరపాటి కరుణాకర్ రాజు, శెర్వీరాల కృష్ణమూర్తి గుప్తా, పొడిచేటి రాములు గౌడ్ లను ఎన్నుకోవడంతోపాటు, చైర్మన్ గా మహంకాళి అశోక్ చారి, వైస్ చైర్మన్ గా బోల్లేపల్లి సూర్యరాజు, అధ్యక్షులుగా ఆత్మకూరి సంతోష్, ఉపాధ్యక్షులుగా తుమ్మ నగేష్, జె.బాజారావు, చేపూరి క్రాంతి కుమార్, కూర రాజు, ప్రధాన కార్యదర్శిగా మోక్లా శంకర్, కోశాధికారిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా కే.ఆనంద్ రెడ్డి, కోత శివకుమార్, కార్యనిర్వహక కార్య దర్శులుగా గెల్లు మల్లికార్జున యాదవ్, బి.తరుణ్ గౌడ్, కార్యనిర్వహక సభ్యులుగా మారబోయిన రమేష్ యాదవ్, జె.శంకర్, గోండ్ల నవీన్ కుమార్, పేరవైన రమేష్ యాదవ్, దాసరి ప్రవీణ్, ప్రచార పౌర సంబంధాల కో-ఆర్డినేటర్ గా కూరపాటి శ్రీరామరాజు లను నియమిస్తున్నట్లు తీర్మానించారు. ఈ సందర్భంగా ఆలయ నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వర్గ విభేదాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరిని కలుపుకుపోతూ ఆలయ అభివృద్ధికి కంకణ బద్ధులమై పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికలు అందజేత



**కుత్బుల్లాపూర్, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఏప్రిల్ నెల 6న ఆదివారం శివకేశవ పంచముఖ ఆలయ ప్రాంగణంలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సోమవారం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి, నవాబ్ తో పాటు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి లను వేరువేరుగా కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహంకాళి అశోక్ చారి, బోల్లేపెల్లి సూర్యరాజు, కూరపాటి కరుణాకర్ రాజు, పొడిచేటి రాములు గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కూరపాటి శ్రీ రామరాజు, ఆత్మకూరి సంతోష్, మొక్లా శంకర్, కూర రాజు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ముజాహిద్పూర్ గ్రామ పెద్దలు

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రంజాన్ పర్వదిన సందర్భంగా ముజాహిద్పూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు గ్రామ పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ రోజున గ్రామంలో మనమందరము సోదర భావము కలిగి ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ ఆనంద్, జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షులు పోమాల అనంతయ్య, ఉప్పు సోమలింగం, బోళ్ళ భీమయ్య, ముస్లిం సోదరులు కాజా,గఫర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాము

**డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్**



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలుసని భీంరెడ్డి పరిగి బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని సాలిడ్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త చెంచు హనుమయ్య అనారోగ్యంతో మరణించారు. వారి యొక్క అంత్యక్రియల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి 5000 పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రే భరత్ కుమార్ 5000 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ స్థానిక అధ్యక్షులు హనుమంతు మాజీ సర్పంచ్ బాలయ్య డీలర్ లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాలు పిరంపల్లి శ్రీనివాస్, హనుమంతు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు పరిగి ఎంఎల్ఏ డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆదివారం మక్త వెంకటాపూర్ గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చౌడాపూర్ మండలంలోని మక్త వెంకటాపూర్ గ్రామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంపిక చేశారు అని అన్నారు. 156 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసింది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వరుసగా అమలు చేస్తుందని తెలిపారు. ఇంకా ఎవరు అయినా అర్హత ఉండి ఇల్లు రాకుంటే నెక్ట్ విడతలో తప్పకుండా వారికి కూడా మంజూరు ఇవ్వడం జరుగుతుంది కాబట్టి రానివారు బాధపడకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి మహేష్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జె.వెంకట్, రామారావు, లాలు,రాథోడ్, సంతోష్, అభిరామ్, మాసయ్య, గ్రామ ప్రజలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పాలకవర్గం కృషి

పాలకవర్గం, రైతుల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని, సెప్టెంబర్-24 నుంచి మార్చి-25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్ల 17 లక్షల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, రైతులకు రుణమాఫీ కింద రూ.5కోట్ల 30 లక్షలు మాఫీ చేయడం జరిగిందని, 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇప్పటివరకు 10వేల బస్తాల యూరియా అందజేయడం జరిగిందని, 596 బస్తాల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎండీ.మజీద్, పెండెం యాదగిరి, కాకులారపు బిక్షం రెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తండాలు అభివృద్ధి

**డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో తాండాలను అభివృద్ధి చేయడంలో కృషి చేస్తుందని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి అన్నారు. అంతారం గ్రామంలోని బిందెంగడ్డ తండా లో సోమవారం 5 లక్షల రూపాయలతో ఉపాధి హామీ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ ఆంజనేయ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బక్కని శ్రీనివాస్ తండావాసులు పాల్గొన్నారు.

# పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**పరిగిఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**




**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రంజాన్ పండుగను పురస్కరించుకుని పరిగి పట్టణ కేంద్రంలోని ఈద్గ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సోమవారం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థన చేశారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు పవిత్రతకు,త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు చంద్రన్న యాదయ్య ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్

**ముస్లిమ్స్ కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాంపల్లి ఎస్సై ఎం.శోభన్ బాబు**

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ నిలుస్తోందని నాంపల్లి మండల ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లా దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ అల్లా చూపిన శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలని అన్నారు. రంజాన్ పర్వదినం విశిష్ఠతను, అల్లాహ్ గొప్పతనాన్ని, ఖురాన్ పవిత్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సోహెల్, దస్తగిరి, ఖైరత్ జానీ, ఎండి గౌస్, సర్వద్దిన్, టిప్పు, ఖాద,ర్ రహీం, అక్బర్, మాజీ ఉపసర్పంచ్ అస్రాభి చాంద్, హమీద్ తదితరులు ఉన్నారు.





# తాళం వేసిన ఇల్లులే దొంగల టార్గెట్

**సీఐ. కె శివశంకర్**

**కోదాడ మార్చి 31 ( క్రైమ్ మిర్రర్) :** కోదాడ పట్టణ ప్రజలకు కోదాడ టౌన్ పోలీసు వారి విజ్ఞప్తి.. వేసవి కాలం నడుస్తున్నందున దొంగల బెడద ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నది.. కావున, మీకు కోదాడ టౌన్ పోలీసు వారి సూచన ఏమనగా, మీరు వేసవి సెలవుల్లో ఊరికి వెళ్లవలసి వస్తే ఇంటికి లోపల వైపు నుండి మాత్రమే తాళం వేసి వెళ్లగలరు. బయటకు కనిపించే విధంగా తాళం వేసి వెళ్లవద్దు.. అదే విధంగా మీ మీ ఇళ్లలో విలువైన వస్తువులు, నగలు, ఆభరణాలు ఉంచి వెళ్లవద్దు. మీ యొక్క బ్యాంక్ లాకర్ లలో భద్రపరచుకొని వెళ్లగలరు. అదేవిధంగా తప్పని సరి పరిస్థితుల్లో ఇంళ్లకు తాళం వేసి వెళ్ళేట్లయితే కోదాడ టౌన్ పోలీసు స్టేషన్ నెంబర్: 8712680148, 9951393225 లకు తెలిపి మీ యొక్క వివరాలు నమోదు చేయించి మాత్రమే వెళ్లగలరు అని కోదాడ టౌన్ శివశంకర్ పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# ఘనంగా గ్రామీణ కలల పరిరక్షణ సేవా సమితి దశమ వార్షికోత్సవ వేడుకలు







**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గ్రామ ఖచ్చీరు వద్ద విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా గ్రామీణ కలల పరిరక్షణ సేవా సమితి దశమ వార్షికోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనారాయణ యక్షగాన బృందం వెంకీర్యాల వారిచే శ్రీ రేణుక ఎల్లమ్మ చరిత్ర యక్షగాన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తూ అత్యద్భుతంగా తెల్లవారులు సుమారు 10 గంటలు నిర్విరామంగా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అంతకుముందు శ్రీ మార్కండేయ బాల భక్త సమాజం కొయ్యలగూడెం వారిచే భజన కార్యక్రమం, ఎడ్ల హిమబిందు రెడ్డి ఆధ్వర్యంలో జాహ్నవి రెడ్డి పర్యవేక్షణలో చిన్నారులచే కూచిపూడి నృత్య కళా ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శేఖర్ కళాబృందం పలివెల వారిచే జముడికె ప్రదర్శన ప్రదర్శించారు. అనంతరం పలువురు ప్రముఖ యక్షగాన కళాకారులను సమితి తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి సైదులు గౌడ్, అధ్యక్షులు గ్యార కిష్టయ్య, సమితి ప్రతినిధులు ఎరుకుల మల్లేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, దొడ్డి రాములు, బడుగు శ్రీరాములు, బడుగు బాలరాజు, పుర ప్రముఖులు చెక్క నరసింహ, బొంగు జంగయ్య గౌడ్, ఉబ్బు వెంకటయ్య, డాక్టర్ శ్వేత ప్రియాంక సుధీర్, డాక్టర్ జెల్లా రామదాసు, శ్రీ సీతారామచంద్ర దేవాలయం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, బడుగు లక్ష్మయ్య, గోశిక స్వామి, ముత్యాల భుపాల్ రెడ్డి, వీసం చంద్ర రెడ్డి, రత్నం నరసింహారెడ్డి, గోశిక బిక్షపతి, కొండూరు వెంకన్న, బొబ్బిళ్ళ శ్రీరాములు, ఉప్పల కృష్ణ గుప్త, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, చింతకింది అంజయ్య గౌడ్, రావుల స్వామి, కంచరకుంట్ల రామ్ రెడ్డి, పాశం రామరాజు, పోలోజు రాజు, బొడిగె ప్రభాకర్, గోశిక రాజేందర్, అర్థ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత ...రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజు**



చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్కెపల్లి కావాలి రమేష్ ముదిరాజ్, తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ ఈ బీ సీ/ఈ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్పిస్తున్నట్లు రమేష్ ముదిరాజ్ తెలిపారు.అర్హులైన అభ్యర్థులు 2025 ఏప్రిల్ 5 లోపు మీ సేవ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబంలో ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు.ఒంటరి మహిళలు ,వితంతువులు, వికలాంగులకు, ఈ పథకం, అమలులో ప్రత్యేకత ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు.దరఖాస్తూదారులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్ట పాస్ పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తూదారునికి, మొబైల్ నెంబర్ వంటి అవసరమైన పత్రాలు ఉండాలని రమేష్ ముదిరాజ్ సూచించారు.స్వయం ఉపాధికి ప్రభుత్వం రాయితీలో పాటు బ్యాంక్ రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు.యూనిట్ ధర రూ.50000/-లోపు ఉంటే 100% రాయితీ,50001- రూ 1,00,000 వరకు 90 % రాయితీ,10% బ్యాంకు రుణం రూ.1,00,000 రూ 2,00,000 వరకు 80% రాయితీ, 20% బ్యాంకు రుణం రూ 2,00,000 - రూ 4,00,000 వరకు 70%రాయితీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు.మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రైతు అందుబాటులో ఉంటుందని తెలిపారు.యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్కెపల్లి కావలి రమేష్ ముదిరాజ్ తెలిపారు.%ళ12:02 ఖఎ, 1/4/2025ఠ% ం91 96035 34905: ఆదర్శంగా నిలుస్తున్న జయసేన అసోసియేషన్ చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ):సమాజానికి ఏదైనా ఒకటి చేయాలనే తపన..ప్రత్యేకత చాటాలనే దృక్పదం ఉన్న యువజనులంతా ఏకమయ్యారు.చేయి చేయి కలిపి జయసేన యూత్ అసోసియేషన్ ను స్థాపించారు.17ఏళ్లుగా అందరూ కలసి మెలసి ఉంటూ కష్టసుఖాల్లో తోడుంటూ సేవా కార్యక్రమాలతో ముందుకు నడుస్తున్నారు మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామానికి చెందిన జయసేన యూత్ అసోసియేషన్.సోమవారం జయసేన యూత్ అసోసియేషన్ వారు రెండు జట్లుగా ఏర్పడి క్రికెట్ టోర్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ టోర్నిలో జయసేన బీ టీం గెలుపొంది ట్రోపిని ముద్దాడింది.అనంతరం క్రిడల్లో ఓటమి లేని విజాయాలుండవని అందరూ కలిసి కట్టుగా ఒకరికి ఒకరూ శుభాకాంక్షలు చాటుకుని స్నేహభావాన్ని కనబర్చారు.

# వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఘనంగా సత్కారం



### విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ కార్యాలయ భవనంలో, వైద్య విద్యను అభ్యసిస్తున్న కాలనీకి చెందిన విద్యార్థులకు ఘనంగా సత్కారం చేశారు. సాధారణ కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులను కాలనీ తరపున పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. తల్లిదండ్రులు, సహచర కాలనీవాసుల మధ్యలో ఇంత గొప్పగా సన్మానం పొందడం తమకు ఎంతో గర్వంగా ఉందని విద్యార్థులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైద్యుడు దేవుడితో సమానం అనే సూక్తిని నిజం చేసే విధంగా ఈ వృత్తిని ఎంచుకున్న ప్రతి ఒక్కరు రోగులకు చక్కటి వైద్య సేవలు అందించాలన్నారు. సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. వైద్య విద్యలో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలను ఇతర విద్యార్థులకు కూడా అందించాలని తెలిపారు. ఇంతగా కష్టపడి విద్యాభ్యాసం చేయించిన తల్లిదండ్రుల కలలను నెరవేర్చి గొప్ప పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. వైద్య సేవలను డబ్బుతో ముడి పెట్టకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆకాంక్షించారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మండల సుభాష్ చంద్ర చారి, కోశాధికారి వనం రాజు, మాజీ అధ్యక్షులు అయ్యాడపు ప్రతాపరెడ్డి, ప్రతినిధులు కొంపెల్లి వెంకట్ రెడ్డి, ముటుకుల్లోజు ప్రభాకర్ చారి, వీసం నరసింహారెడ్డి, బొడ్డు సంజీవరెడ్డి, దాసోజు సంపూర్ణ చారి, దేవరకొండ భూపాల్ చారి, కాట్రగడ్డ శ్రీనివాస్, ముటుకుల్లోజు సదానంద చారి, కొత్త వెంకటేష్, సూరోజు సత్యనారాయణ, కొయ్యల వెంకటేష్ అంబటి శ్రీనివాస్ వేణువు సత్తిరెడ్డి బైరు కృష్ణ పోలోజు శ్రీనివాస్ చారి, నల్ల పర్వతాలు, వీరమల్ల సూర్యనారాయణ, కోర్వ్పూరి గోపాల్, సామ సత్తిరెడ్డి, వలమల్ల పూర్ణచందర్ రావు, కందుకూరి కిషోర్, చెరుకు మల్లేష్, గుర్రం శ్రీహరి, దర్శనం నరసింహ, ముత్యాల రామనర్సమ్మ, వనం మమత, పోలోజు శ్రీలత, జమాల్‌పూరం రుక్కుంబాయి, సురోజు శోభారాణి, బైరు మహేశ్వరి, కొత్త పుష్ప, దాసోజు దివ్య, కందగట్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


# యువత ...రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావలి రమేష్ ముదిరాజు





చేవెళ్ల (క్రైమ్ మిర్రర్ ): యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్కెపల్లి కావాలి రమేష్ ముదిరాజ్, తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ ఈ బీ సీ/ఈ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్పిస్తున్నట్లు రమేష్ ముదిరాజ్ తెలిపారు.అర్హులైన అభ్యర్థులు 2025 ఏప్రిల్ 5 లోపు మీ సేవ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబంలో ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు.ఒంటరి మహిళలు ,వితంతువులు, వికలాంగులకు, ఈ పథకం, అమలులో ప్రత్యేకత ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు.దరఖాస్తూదారులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్ట పాస్ పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తూదారునికి, మొబైల్ నెంబర్ వంటి అవసరమైన పత్రాలు ఉండాలని రమేష్ ముదిరాజ్ సూచించారు.స్వయం ఉపాధికి ప్రభుత్వం రాయితీలో పాటు బ్యాంక్ రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు.యూనిట్ ధర రూ.50000/-లోపు ఉంటే 100% రాయితీ,50001- రూ 1,00,000 వరకు 90 % రాయితీ,10% బ్యాంకు రుణం రూ.1,00,000 రూ 2,00,000 వరకు 80% రాయితీ, 20% బ్యాంకు రుణం రూ 2,00,000 - రూ 4,00,000 వరకు 70%రాయితీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు.మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రైతు అందుబాటులో ఉంటుందని తెలిపారు.యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెన్కెపల్లి కావలి రమేష్ ముదిరాజ్ తెలిపారు.


# రంజాన్ రోజు విషాదం

### ఊరచెరువులో పడి తండ్రీ తనయుల మృతి

ఖమ్మం: బోనకల్ మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో రంజాన్ పండుగ రోజు ఓ ముస్లిం కుటుంబంలో తండ్రి, తనయుల మృతితో విషాదం నెలకొంది. తమ ఇంటిపక్కనే ఉన్న ఊర చెరువు వారి పాలిట మృత్యుకౌగిలిగా మారి వారిద్దరిని బలితీసుకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఊర చెరువు పక్కనే పఠాన్ ఇసూబ్ ఖాన్ (75) ఇల్లు నిర్మించుకొని కాపురం ఉంటు-న్నాడు. ఆయనకు ముగ్గురు కుమారులు. వీరిలో పెద్ద కుమారుడు, చిన్న కుమారుడు ఖమ్మంలో ఉంటు-ండగా రెండో కుమారుడు కరీముల్లాఖాన్ తండ్రితో ఉంటు-న్నాడు. రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన నమాజ్‌కు తండ్రీతనయులు వెళ్ళివచ్చారు. ఆ తరువాత సాయంత్రం 4 గంటల సమయంలో మానసికస్థితి సరిగ్గాలేని తండ్రి గేటు తీసుకొని చెరువులోకి దిగాడు. ఈత రాని తన తండ్రి చెరువులోని పెద్ద గుంతలో దిగటంతో గమనించిన తనయుడు కరీముల్లా ఖాన్ (45) తండ్రిని కాపాడే ప్రయత్నంలో కాలు జారి తండ్రి పడిన గుంతలోనే పడి మృతి చెందాడు. నిత్యం జనం రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ఈ ఇద్దరు చెరువు గుంతలో పడిన విషయాన్ని బోనకల్ నుండి రాయన్నపేట వెళ్లే ఓ మహిళ చూసి కేకలు వేసింది. అదే గ్రామానికి చెందిన కాలసాని అయితం, మరీదు వీరబాబు అనే యువకులు చెరువులోకి దిగి తండ్రీ కొడుకులను బయటకు తీసుకువచ్చారు. ప్రాణంతో ఉన్నారేమోనని ప్రయత్నించిన గ్రామస్థులకు నిరాశే ఎదురైంది. అప్పటికే వారిద్దరూ మృతి చెందటంతో వారి కుటుంబంతోపాటు- గ్రామంలో విషాదం నెలకొంది.





# రాజు కంటే ఎక్కువ దేవుడి కంటే తక్కువ



ఆరేళ్ల క్రితం విడుదలైన మలయాళ చిత్రం 'లూసిఫర్' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయం సాధించింది. మోహన్‌లాన్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా పొలిటికల్ డ్రామాగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన 'ఎల్ 2: ఎంపురాన్' నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. దాదాపు 180కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాపై దక్షిణాదిలో భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమా టైటిల్ 'ఎంపురాన్'కు అర్థమేమిటని చర్చ సోషల్‌మీడియాలో జరుగుతున్నది. 'లూసిఫర్' అంటే క్రైవస్తంలో దైవదూత అని అర్థం. భగవంతుని ఆజ్ఞను వ్యతిరేకించి భువిపైకి వచ్చి దుష్టుడిగా మారి, మానవాళి పాపాలు చేసేందుకు ప్రేరేపించేవాడినే 'లూసిఫర్' అంటారు. ఇక సీక్వెల్ 'ఎంపురాన్' టైటిల్ అర్థం ఏమిటంటే..'రాజు కంటే ఎక్కువ.దేవుడి కంటే తక్కువ' అని అర్థం. సినిమాలో హీరో మోహన్‌లాల్ పాత్ర తాలూకు వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తూ ఈ టైటిల్ పెట్టారని తెలిసింది.

## సంపాదనలో నంబర్‌వన్



అగ్ర కథానాయిక రష్మిక మందన్న పట్టిందల్లా బంగారమవుతున్నది. ఇటీవలకాలంలో ఈ కన్నడ కస్తూరి నటించిన సినిమాలన్నీ ఐదొందల కోట్ల వసూళ్ల మైలురాయిని దాటడం విశేషం. యానిమల్, పుష్ప-2, ఛావా చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టాయి. దాంతో అభిమానులు మోస్ట్ లక్కీయెస్ట్ హీరోయిన్ ఇన్ ఇండియన్ సినిమా అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ భామ ఆస్తుల గురించి ఫోర్బ్స్ సంస్థ ఆసక్తికరమైన విషయాలను బయటపెట్టింది.

ఇప్పటికే రష్మిక మందన్న 70కోట్ల వరకు ఆస్తులను సంపాదించిందని, త్వరలో అది 100కోట్లకు చేరుకుంటుందని అంచనా వేసింది. హైదరాబాద్‌తో పాటు ముంబయి, బెంగళూరు, గోవా, కూర్గ్‌లో రష్మిక మందన్నకు సొంత నివాస భవనాలున్నాయి. వీటి విలువ వందకోట్లకుపైనే ఉంటుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దక్షిణాదితో పాటు హిందీలో వరుస సక్సెస్‌లతో రష్మిక మందన్న రెమ్యునరేషన్‌ను భారీగా పెంచిందని, ఒక్కో సినిమాకు పది కోట్ల వరకు ఛార్జ్ చేస్తుందని చెబుతున్నారు. దక్షిణాది కథానాయికల్లో సంపాదనపరంగా ఆమె నెంబర్‌వన్ అని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి.

## ఆ రోజు అవకాశం రాదనుకున్నా..!

**డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ ఆసక్తికర వ్యాఖ్యలు..**

సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. ప్రదీప్ రంగనాథన్ హీరోగా వచ్చిన 'డ్రాగన్' చిత్రంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. చిత్ర పరిశ్రమలోకి 2021లోనే ఎంట్రీ ఇచ్చినా.. ఈ తమిళంలో తొలిసారిగా నటించిన చిత్రమే కయాదుకు మంచి గుర్తింపును తీసుకువచ్చింది. ప్రస్తుతం తమిళంలోనే అథర్వ సరసన నటిస్తున్నది. ఈ క్రమంలో ఇంటర్వ్యూలో కయాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను దిగువ మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయినని.. అందరూ కలలను సాకారం చేసుకోవడం కష్టమని చెప్పింది. తాను రాణించి.. లక్ష్యాన్ని సాధించాలని కలలు కంటున్న అమ్మాయిలకు మార్గం సుగమం చేయాలని అనుకుంటున్నానని చెప్పింది. డ్రాగన్‌కు ముందు కయాదు అంటే ఎక్కువ మందికి తెలియదని.. ప్రస్తుతం సినిమాలోని తన పాత్రను ఇష్టపడుతున్నారని.. ఇప్పటికీ తనను కయాదు లోహర్‌గానే గుర్తిస్తారని చెప్పింది. ఇది సాధించడం చాలా కష్టమని.. ఈ ప్రేమను పొందడం తన అదృష్టమని తెలిపింది. దర్శకులు, నిర్మాతలు నాలోని ప్రతిభను గుర్తిస్తున్నారని.. తాను ఎప్పుడు కలలు కనే ప్రాజెక్టులు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. కాలేజీలో చదువుతున్న సమయంలో టైమ్ ఫ్రెష్ ఫేస్ సీజన్-12లో పాల్గొనాలని తల్లి సూచించిందని.. వేసవి సెలవుల సీజన్ కావడంతో పాల్గొని గెలిచానని చెప్పింది.

## బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ



బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు.

## వినోదానికి సరికొత్త నిర్వచనం



మెగాస్టార్ చిరంజీవి పర్‌ఫెక్షనిస్ట్. ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతారు. ఇక ఆయన కామెడీ టైమింగ్ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. చిరు పూర్తిస్థాయి కామెడీ సినిమా చేస్తే చూడాలని ఆయన అభిమానులు ఆతృతగా ఎదరుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ ఫుల్‌లెంగ్త్ కామెడీ రోల్ కోసం ఆయన సిద్ధమవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. షైన్‌స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ పతాకాలపై సాహు గారపాటి నిర్మించనున్నారు. బుధవారం సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. దర్శకుడు అనిల్ రావిపూడి తనదైన శైలిలో అద్భుతమైన కామెడీ, యాక్షన్, ఎమోషన్ మేళవించి ఈ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని, కథ విన్నవెంటనే చిరంజీవి సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, వినోదానికి సరికొత్త నిర్వచనంలా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ సినిమా చిరంజీవి..శంకర్ వరప్రసాద్‌గా పూర్తి స్థాయి కామెడీ అవతార్‌లో కనిపిస్తారని దర్శకుడు అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.